# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

శుక్రవారం, 6 డిసెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## హరీశ్‌రావును అరెస్టు చేయొద్దు

### కఠిన చర్యలు కూడా వద్దు.. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు



**హైదరాబాద్, డిసెంబర్ 5:** పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుకు హైకోర్టులో ఊరట లభించింది. హరీశ్ రావును అరెస్టు చేయరాదని, ఎలాంటి కఠిన చర్యలు తీసుకోరాదని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి గాధగోని చక్రధర్‌గౌడ్ ఫిర్యాదు మేరకు నమోదైన కేసును సవాల్ చేస్తూ హరీశ్‌రావు వేసిన పిటిషన్‌లో హైకోర్టు పంజాగుట్ట పోలీసులకు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. కౌంటర్ దాఖలు చేయాలని చక్రధర్ గౌడ్‌కు నోటీసులు జారీచేసింది.




# చెప్పింది చేశాం

## ఇందిరమ్మ ఇండ్లు కట్టించే బాధ్యత నాది

- ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావాలి
- పేదలు ఆత్మగౌరవంతో బతకాలనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- లబ్ధిదారుల ఎంపికలో అత్యంత పేదవారికే తొలి ప్రాధాన్యం
- రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం
- ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు
- గతంలోని ఇందిరమ్మ ఇళ్ల రుణాలు మాఫీ
- ఇందిరమ్మ ఇళ్ల యాప్ ఆవిష్కరణలో సీఎం రేవంత్‌రెడ్డి

మేం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని అడ్డుకునేందుకు మారీచులు, సుబాహుల్లా, రాహుకేతువుల్లా అడ్డుపడుతున్నారు. కేసీఆర్.. మీ పిల్లలిద్దరినీ మాపైకి ఉసిగొల్పి ఎందుకిలా చేస్తున్నారు. ఎందుకు పెద్దరికం నిలబెట్టుకోవడం లేదు. శాసనసభలో ప్రధాన ప్రతిపక్ష నేత సీటు ఖాళీగా ఉండటం రాష్ట్రానికి మంచిది కాదు. - సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 5:** 'ఇల్లు కట్టిచూడు.. పెళ్లి చేసి చూడు అని పెద్దలు అన్నారు.. మేం ఇళ్లు కట్టిస్తాం.. ఇంటిలో యువతులు ఉంటే పెళ్లి చేసుకోవాలి' అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 'రోటీ కపడా ఔర్ మకాన్ అనేది ఇందిరమ్మ నినాదం.. ఇల్లు, వ్యవసాయం, భూమిని ప్రజలు ఆత్మగౌరవంగా భావిస్తారు. అందుకే ఇందిరాగాంధీ దశాబ్దాల క్రితమే ఇల్లు, భూపంపిణీ పథకాలను ప్రారంభించారు. ఏ గ్రామానికి పోయినా గుడి లేకపోవచ్చు.. కానీ ఇందిరమ్మ కాలనీ లేని - మిగతా 2వ పేజీలో



# తెలంగాణ సమగ్రాభివృద్ధి

- కీలకంగా ఐటీ, పారిశ్రామిక కంపెనీల ఏర్పాటు
- ప్రపంచస్థాయి జీసీసీల రాష్ట్రం వైపు ఆకర్షణ
- పదేళ్లలో జహీరాబాద్ నిమ్జ్‌పై నిర్లక్ష్యం
- వేల కోట్ల పెట్టుబడులతో వేలాదిమందికి ఉపాధి
- ఆటోమొబైల్ కేంద్రంగా హైదరాబాద్‌ను నిలపాలి
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, డిసెంబర్ 5:** తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లోనూ సమగ్రాభివృద్ధితో దూసుకుపోతోందని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తవుతున్న సందర్భంగా ఐటీ, పరిశ్రమల శాఖల వార్షిక నివేదికపై గురువారం సచివాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధిలో ఐటీ, పారిశ్రామిక కంపెనీల ఏర్పాటు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఏడాది కాలంలోనే అద్భుత ప్రగతిని సాధించి ముందుకు సాగుతుందన్నారు. ఐటీ రంగంలో అనేక గ్లోబల్ కేపబులిటీ సెంటర్లను ఆకర్షించామని తెలిపారు. ఫెడెక్స్, జెడ్ఎఫ్‌టెక్, మారియట్ వంటి సంస్థలు రాష్ట్రంలో తమ కార్యకలాపాలను ప్రారంభించాయని పేర్కొన్నారు. లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ గ్రూప్, కాగ్నిజెంట్, ఆర్సెసీఎం, ఊబర్, మైక్రాన్ టెక్నాలజీ వంటి కంపెనీలు తమ కంపెనీలను మరింత విస్తరించారని వెల్లడిం చారు. టీ-హబ్ ద్వారా 291 మిలియన్ డాలర్ల ఫండ్‌ను రైజ్ చేసినట్టు తెలిపారు. తెలంగాణ యువతకు స్టార్టప్ ఆవిష్కరణకు సహకారం అందించడంలో భాగంగా ఇన్నోవేట్ తెలంగాణ కార్యక్రమాన్ని చేపట్టినట్టు చెప్పారు. టీ-బ్రిడ్జ్ ద్వారా పెట్టుబడులను ఆకర్షించేందుకు 12 దేశాలతో ఎంవోయూ చేసుకున్నామని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ వింగ్ ద్వారా రూ.6 వేల - మిగతా 2వ పేజీలో



## అల్లు అర్జున్‌పై కేసు

- ఆయన భద్రతాసిబ్బందితోపాటు సంధ్య థియేటర్ యాజమాన్యంపైనా!
- మహిళ మృతి నేపథ్యంలో..
- బీఎన్ఎస్‌లోని నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద నమోదు
- అల్లు అర్జున్ వస్తున్నట్టు యాజమాన్యం సమాచారం ఇవ్వలేదు: పోలీసులు
- నేరం రుజువైతే పదేళ్లదాకా జైలు!

**చిక్కడపల్లి/కవాడిగూడ, డిసెంబరు 5:** సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో మహిళ మృతి చెందిన నేపథ్యంలో.. సినీ నటుడు అల్లు అర్జున్‌పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనతో పాటు సంధ్య థియేటర్ యాజమాన్యంపైన, అల్లు అర్జున్ సెక్యూరిటీ సిబ్బందిపైనా భారత న్యాయ సంహితలోని సెక్షన్ 105 (హత్య కిందకు రాని ప్రాణనష్టం కేసుల్లో పెట్టే సెక్షన్), 118(1) - మిగతా 2వ పేజీలో

## ఫడ్నవీస్‌కు పట్టాభిషేకం

### దేవేంద్ర సరితా గంగాధర్‌రావు ఫడ్నవీస్ అనే నేను..

- మహారాష్ట్ర సీఎంగా ప్రమాణ స్వీకారం
- ప్రమాణం చేయించిన గవర్నర్ సీపీ రాధాకృష్ణన్
- డిప్యూటీ సీఎంలుగా షిండే, అజిత్ పవార్
- ముంబైలోని ఆజాద్‌మైదాన్ వేదికగా కార్యక్రమం
- ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్, నడ్డా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తదితరులు హాజరు
- ఆధునిక అభిమన్యుడు!

'నేను సముద్రం అలలవంటి వాడిని.. మళ్లీ తిరిగొస్తాను' అని గతంలో చేసిన వ్యాఖ్యలను దేవేంద్ర ఫడ్నవీస్ నిజంచేశారు. దేవేంద్ర సరితా గంగాధర్‌రావు ఫడ్నవీస్ అను నేను అంటూ.. మహారాష్ట్ర 18వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దక్షిణ ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో గురువారం సాయంత్రం అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవీస్‌తో ప్రమాణం చేయించారు. దీంతో ఫడ్నవీస్ ముచ్చటగా మూడోసారి మహారాష్ట్ర సీఎంగా పగ్గాలు చేపట్టారు.



నేను ఆధునిక అభిమన్యుడిని.. చక్రవ్యూహాన్ని ఛేదించడం, విజయం సాధించడం తెలిసినవాడిని. - మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్

**ముంబై, డిసెంబర్ 5:** మహారాష్ట్రలో అఖండ విజయంతో అధికారంలోకి వచ్చి మహాయుతి కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ముందుకు కదిలింది. గురువారం ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణం చేయగా, శివసేన అధినేత ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ అధినేత అజిత్ పవార్‌లు ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ - మిగతా 2వ పేజీలో




## కౌశిక్‌రెడ్డి అరెస్టు.. హైడ్రామా!

- ఉదయమే కౌశిక్ నివాసానికి హరీశ్.. అదుపులోకి తీసుకున్న పోలీసులు
- అనంతరం కౌశిక్ రెడ్డి, 20 మంది కార్యకర్తల అరెస్టు.. అక్రమం: కవిత
- సిద్దిపేటలో రేవంత్ దిష్టిబొమ్మ దహనం.. నేడు నెక్లస్ రోడ్డులో నిరసనలు

**హైదరాబాద్ సిటీ/రాయదుర్గం/బంజారాహిల్స్, డిసెంబరు 5:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని గురువారం బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఆయన అరెస్టుకు ముందు, తర్వాత హైడ్రామా నెలకొంది. కౌశిక్ రెడ్డి అరెస్టును అడ్డుకొనేందుకు కొండాపూర్‌లోని ఆయన నివాసానికి వచ్చిన మాజీ మంత్రి హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతలను వచ్చినవారిని వచ్చినట్లుగా పోలీసులు అరెస్టు చేశారు. తన ఫోన్ ట్యాపింగ్‌కు గురవుతోందని.. ఇందుకు సీఎం రేవంత్, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి కారణమని ఫిర్యాదు చేసేందుకు బుధవారం కౌశిక్‌రెడ్డి బంజారాహిల్స్ ఠాణాకు చేరుకున్నారు. అదే సమయంలో సీఐ రాఘవేంద్ర తన వాహనంలో బయటకు వెళుతున్నారు. గమనించిన కౌశిక్‌రెడ్డి తన కారుతో సీఐ వాహనాన్ని అడ్డుకున్నాడు. తన ఫిర్యాదు స్వీకరించాలని కోరారు. ముఖ్యమైన పనిమీద బయటకు వెళుతున్నానని స్టేషన్‌లో మిగతా సిబ్బందికి ఫిర్యాదు ఇవ్వాలని సీఐ సమాధానమిచ్చినా కౌశిక్‌రెడ్డి వినిపించుకోలేదు. ఆయనతో - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే

హైదరాబాద్
శుక్రవారం, 6 డిసెంబర్, 2024

# కౌశిక్‌రెడ్డి అరెస్టు.. హైడ్రామా!

(మొదటి పేజీ తరువాయి)

వాగ్వావాదానికి దిగారు. దీనిపై సీఐ రాఘవేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు బీఎన్ఎస 57,126(2), 127(2), 132, 224, 333, 451(3), 191(2) రెడ్ విత్ 190,3(5) కింద కేసులు నమోదు చేశారు. గురువారం ఉదయం పోలీసులు భారీ బందోబస్తుతో కొండాపూర్‌లోని కౌశిక్‌రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన్ను, మరో 20 మంది బీఆర్ఎస్ కార్యకర్తలను బంజారాహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అంతకుముందు... విషయం తెలియడంతో కౌశిక్‌రెడ్డి ఇంటికి హరీశ్ రావు వెళ్లారు. మీ దగ్గర ఎఫ్ఐఆర్ ఉందా? నోటీసులు ఇచ్చారా? అని పోలీసులను హరీశ్ ప్రశ్నించారు. ఎఫ్ఐఆర్ ఉన్నందున నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదని పోలీసులు చెప్పారు. ఎఫ్ఐఆర్ చూపించాలని అడగగా.. ప్రస్తుతం తమ దగ్గర లేదని చెప్పిన పోలీసులు అక్కడి నుంచి హరీశ్‌ను అదుపులోకి తీసుకొని గచ్చిబౌలి పోలీసస్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో కౌశిక్ ఇంటివద్ద హరీశ్ అభిమానులు ఆందోళన చేయడంతో కాస్త ఉద్రిక్తత నెలకొంది. ఇక కౌశిక్‌రెడ్డి నివాసం వద్దకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి రాగా వారినీ పోలీసులు అదుపులోకి తీసుకొని రాయదుర్గం పోలీసస్టేషన్‌కు తరలించారు. హరీశ్ అరెస్టు విషయం తెలియడంతో పార్టీ శ్రేణులు అక్కడికి తరలివచ్చాయి. వెంటనే ఆయన్ను విడుదల చేయాలని స్టేషన్ ముందు బైఠాయించారు. కాగా గచ్చిబౌలి పీఎసలో ఉన్న హరీశ్‌ను కలిసేందుకు బీఆర్ఎస్ నేతలు తరలివచ్చారు. ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాగంటి గోపినాథ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రులు మహమూద్ అలీ, నిరంజన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు హరీశ్‌ను కలిశారు. రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లోని జగదీశ్వర్‌రెడ్డిని పలువురు నేతలు కలిశారు. హరీశ్‌ను కలిసిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన కౌశిక్‌రెడ్డిపై కేసు పెట్టడం దారుణమన్నారు. ఉదయం నుంచి అరగంటకో సెక్షన్ మారుస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే పల్లా, ఎర్రబెల్లి మాట్లాడుతూ రేవంత్ ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలు నేరవేర్చడంలో విఫలమయ్యారని, దానిని ప్రశించినందుకు బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. కాగా హరీశ్ అరెస్టును నిరసిస్తూ సిద్దిపేట జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ కార్యకర్తలు దహనం చేశారు. మెదక్ జిల్లా నర్సాపూర్ జాతీయ రహదారిపై ఎమ్మెల్యే సునీతా రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించి, సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి, హరీశ్ అరెస్టు చేశారని ఆరోపిస్తూ ఇందుకు నిరసనగా శుక్రవారం నెక్లెసరోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనలు చేపట్టేందుకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది.

## సైకో, ఫ్యాక్షనిస్టులా రేవంత్ తీరు

### పగ, ప్రతీకారంతో విపక్ష నేతలను టార్గెట్ చేస్తున్నారు: హరీశ్

**హైదరాబాద్ సిటీ:** 'సీఎం రేవంత్ రెడ్డి సైకోలా, ఫ్యాక్షనిస్టులా వ్యవహరిస్తున్నారు. పగ, ప్రతీకారంతో శాడిస్టిక్ ప్రెషర్‌తో పని చేస్తున్నారు. ప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెట్టేందుకు లక్ష్యం చేసుకుంటున్నారు' అని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. కేసులు, ఎఫ్ఐఆర్‌లు పోలీసస్టేషన్లలో నమోదు కావడం లేదని, గాంధీభవన్‌లో తయారు చేస్తున్నారని విమర్శించారు. గచ్చిబౌలి పోలీసస్టేషన్ నుంచి విడుదలైన అనంతరం హరీశ్ మీడియాతో మాట్లాడారు. మార్పు.. మార్పు.. అన్న రేవంత్.. నిర్బంధాలు, అక్రమ అరెస్టులు తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు. పోలీసులను అతిగా ప్రయోగించిన ఏ ప్రభుత్వమూ నిలబడదనే సంగతి సీఎం గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి శాశ్వతం కాదన్న విషయాన్ని పోలీసులూ గుర్తుంచుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రజా పాలన కాదు.. రాక్షస పాలన నడుస్తోందని విమర్శించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడినైన తనను ఎందుకు అరెస్టు చేస్తున్నారని రాహుల్ గాంధీ అడుగుతున్నారని.. మరి, తెలంగాణలో వాళ్ల పార్టీ ప్రభుత్వం చేస్తున్నదేమిటి? అని మండిపడ్డారు. రేవంత్‌ను బాగుచేయాలని, లేదంటే సీఎంను మార్చాలని రాహుల్‌ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఏడాదిలో ఎన్నడైనా కేసీఆర్ పేరెత్తకుండా మాట్లాడారా?మీరు బూతులు తిడితే మేం భరించాలా? మీకు సూచనలివ్వాలా? అని రేవంత్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. కౌశిక్‌రెడ్డిని అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారని, 12 గంటలైనా మెజిస్ట్రేట్ ముందు ఎందుకు ప్రవేశపెట్టలేదు? అని ప్రశ్నించారు. కౌశిక్‌రెడ్డిని విడుదల చేసే వరకు నిద్రపోమని, ఆయనకు అండగా ఉంటామన్నారు.

## ఫడ్నవీస్‌కు పట్టాభిషేకం

(మొదటి పేజీ తరువాయి)



నడ్డా, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ హాజరయ్యారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ సహా ఎన్డీయే కూటమికి సంబంధించిన 20 మంది ముఖ్యమంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఫడ్నవీస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకారోత్సవం నేపథ్యంలో పోలీసులు ముంబైలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఐదుగురు అదనపు కమిషనర్లు, 15 మంది డీసీపీలు, దాదాపు 700 ఇతర అధికారులతోపాటు 4000 మందికిపైగా భద్రతా సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు. సుమారు 8వేల సీసీ కెమెరాలను ఏర్పాట్లు చేసి భద్రతను పర్యవేక్షించారు. కార్యక్రమానికి సుమారు 40వేల మంది మహాయుతి మద్దతుదారులు వస్తారని అంచనా వేసి అధికారులు అందుకు దగ్గ ఏర్పాట్లు చేశారు. అయితే అధికారులు అంచనా వేసినదానికంటే ఎక్కువ మంది ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆజాద్ మైదానంలో పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో వాహనాదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది.

### హాజరైన సినీ, వ్యాపార ప్రముఖులు

ఆజాద్ మైదాన్ వేదికగా జరిగిన కార్యక్రమానికి బాలీవుడ్ కథానాయకుడు సల్మాన్ ఖాన్, రణవీర్ సింగ్, రణబీర్ సింగ్, షారుఖ్ ఖాన్ తదితరలు హాజరయ్యారు. అలాగే మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ పారిశ్రామికవేత్తలు ముఖేష్ అంబానీ, ఆయన తనయుడు అనంత్ అంబానీ, గౌతమ్ అదానీ, ఆదిత్య బిర్లా గ్రూప్స్ చైర్మన్ కుమార మంగళం బిర్లాతోపాటు ఆయన కూతురు కూడా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వచ్చారు.

### పొలిటికల్ చేంజ్ చూస్తారు

మహారాష్ట్ర ప్రజలు తన పాలనలో రాజకీయ మార్పును చూస్తారు తప్ప ప్రతీకారం కాదని దేవేంద్ర ఫడ్నవీస్ పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారం తర్వాత మీడియాతో మాట్లాడిన ఆయన రానున్న ఐదేళ్లలో సుస్థిర పాలన అందిస్తామన్నారు.

# చెప్పింది చేశాం.. ఇందిరమ్మ ఇండ్లు కట్టించే బాధ్యత నాది

(మొదటి పేజీ తరువాయి)

ఊరు ఉండదు. ఇందిరమ్మ ప్రజా పాలనలో సొంతింటి కలతో పేదలు ఆత్మగౌరవంగా బతకాలనే ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించి ఇస్తుంది' అని సీఎం పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటికి సంబంధించి 'మొబైల్ యాప్' ను సీఎం రేవంత్‌రెడ్డి గురువారం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర గృహనిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రూ.10 వేల వ్యయంతో ప్రారంభ మైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాం నాటికి రూ.1.25 లక్షలకు చేరిందని, ఇప్పుడు రూ. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల వరకు ప్రతి పేదవాడికి ప్రభుత్వం సాయం చేస్తుందన్నారు. అత్యంత పేదవారికి, అర్హులైన వారికే ప్రభుత్వ ఇల్లు చెందాలన్నదే తమ ధ్యేయమని, దళితులు, గిరిజనులు, పారిశుధ్య కార్మికులు, వికలాం గులు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్స్‌కు ఇళ్ల కేటాయింపులో తొలి ప్రాధాన్యం ఉంటుం దన్నారు. అందుకు ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్రంలోని 119 నియోజక వర్గాల్లో మొత్తం 4.50 లక్షల ఇళ్లను నిర్మించాలనే లక్ష్యంగా పెట్టుకుని, పరిపాలన అనుమతులు ఇచ్చామని సీఎం వివరించారు. ప్రభుత్వానికి సంక్షే మం, అభివృద్ధి రెండు కళ్లు అని, ఈ రెండింటిని అమలు చేసుకుంటూ ప్రభుత్వం ముం దుకెళ్లుతోందని తెలిపారు. తాము ఎన్నికల ముందు చెప్పిందే చేసి చూపించామని ముఖ్యమంత్రి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇచ్చే భాద్యత తనదేనన్నారు. లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరగకుండా ఏఐ విధానాన్ని అనుసరిస్తామని, బిల్లులు చెల్లింపులో ఎవరికి కూడా ఒక్క రూపాయి లంచం ఇవ్వకుండా గ్రీన్ ఛానల్ ద్వారానే నాలుగు పర్యాయాలు నిర్మాణం ఖర్చులు చెల్లిస్తామన్నారు. ప్రతి మండలంలో ఒక మోడల్ హౌస్‌ను నిర్మిస్తున్నట్లు చెప్పారు.

### బెల్ట్ షాపులే ఎక్కువగా దర్శనమిచ్చాయి

బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన ఇళ్లను మధ్యలో వదిలేసిన వాటికి కూడా తమ ప్రభుత్వం రూ. 195 కోట్ల నిధులు కేటాయించడంతోపాటు బ్యాంకు రుణాలను కూడా చెల్లించి రుణవిముక్తులను చేశామన్నారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వాలు పేదలకు 25 లక్షల ఇళ్లు నిర్మించి ఒదని, ఆ తర్వాత వచ్చిన కేసీఆర్ ప్రభుత్వ పదేళ్ల కాలంలో కేవలం 1.52 లక్షల ఇళ్లు నిర్మించారని, అందులో 65 వేల ఇళ్లనే పూర్తిచేశారని తెలిపారు. 9 నెలల్లో ప్రగతిభవన్, ఆ తర్వాత సచివాలయం, వందల ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లతోపాటు 33 జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్న కేసీఆర్, పేదలకిచ్చిన డబుల్‌బెడ్ రూం ఇళ్లను మాత్రం పూర్తిచేయలేదన్నారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను పిట్టగూళ్లని, కొడుకు, కోడలు..
బిడ్డ, అల్లుడు వస్తే ఎక్కడుంటారని ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టిన కేసీఆర్.. తన పదేళ్లలో డబుల్‌బెడ్ రూం ఇళ్లను




ప్రారంభించి కేవలం 65 వేల ఇళ్లను మాత్రమే నిర్మించారని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కంటే బెల్ట్‌షాపులే ఎక్కువగా దర్శనమిచ్చాయని, అందుకు ఆ ప్రభుత్వం ప్రోత్సహించిందని సీఎం ఆరోపించారు. కేసీఆర్ సర్కార్ చేసిన రూ. 7లక్షల కోట్ల అప్పులకు అసలు, వడ్డీ కలిపి నెలకు రూ. 6,500 కోట్లు చెల్లిస్తున్నామని, అప్పు లు తీర్చడానికి మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితి కల్పించారని సీఎం మండిపడ్డారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను పక్కన పెడితే.. అప్పులు మోయలేక నడుములు పోతున్నాయన్నారు.

### ఆదివాసీ, గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక కోటా..

ఐటీడీఏ ప్రాంతాల పరిధిలోని ఆదివాసీలు, చెంచులు, గోండు, ఇతర గిరిజన వర్గాలకు ఇందిర్మ ఇళ్ల పథకంలో ప్రత్యేక కోటాను అమలు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆదివాసీ, గోండులు దేశానికి మూల పురుషులని, ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేకుండానే అర్హులైన వారిని ఎంపిక చేస్తామని తెలిపారు. ఆదివాసీలకు కాంగ్రెస్ హయాంలోనే ఇచ్చిన ఇళ్లు ఉన్నాయని, గత పదేళ్ల బీఆర్ఎస్ సర్కార్ ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేసిన సమయంలో ఆదివాసీలు తమను కలిసి ఎన్నో సమస్యలను చెప్పుకున్నారని సీఎం పేర్కొన్నారు.

### మీ పిల్లలను మా మీదకు ఉసిగొల్పడం మంచిది కాదు.

ఇప్పటికైనా మీ ఆలోచన విధానంలో మార్పు రావాలి. మీ విధానమేంటి..? ఆలోచనేంటి..?ఈ ప్రభుత్వమే నడవొద్దా..? ప్రజలకు సంశ్రీక్షేమం చేపట్టవద్దా..? రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లాల్సిన అవసరం లేదా..? మీరు సభకే రావడం లేదు. దీన్ని రాష్ట్ర ప్రజలు ఏ విధంగా అర్థం చేసుకోవాలి..? మీ అనుభవం, చతురతను ఉపయోగించి పాలక పక్షానికి సూచనలు చేయండి. ఏ సూచన చేయకుండా అడ్డుకుంటామనే విధానంలో ఉండటం తెలంగాణకు మంచిదా..? పార్టీ నేతలు తెలియక ఏదైనా అన్నప్పుడు ఇది మంచి పద్ధతి కాదని చెప్పాలి కదా..? మీ పిల్లలిద్దరినీ మాపైకి ఉసిగొల్పి ఎందుకిలా చేస్తున్నారు. ఎందుకు పెద్దరికం నిలబెట్టుకోవడం లేదు' అని కేసీఆర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. క్లాస్ రూమ్‌లో హెూం వర్క్ చేయని పిల్లలు, హెూం వర్కు చేసిన వాడి పుస్తకాన్ని చించేసినట్లు, ఆట బొమ్మలను విరగొట్టే చిన్న పిల్లల మాదిరిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ నెల 9 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలకు మాజీ సీఎం కేసీఆర్ హాజరు కావాలని, ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు.

### కేసీఆర్, కిషన్‌రెడ్డి, బండికి ఆహ్వానం

ఈనెల 7,8,9 తేదీల్లో ప్రజాపాలన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలి పారు. సచివాలయం, నెక్లెస్‌రోడ్డులో వేడుకలు నిర్వహిస్తామని, డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. ఈ ఉత్సవాలకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ లను రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానిస్తుందని తెలిపారు. వీరికి ఆహ్వాన పత్రాలు అంద జేసేందుకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రొటోకాల్ అధికారులు వెళ్తారని చెప్పారు. తమిళనాడు స్ఫూర్తిగా తీసుకుని పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ రాష్ట్రంలో నాయకులు, పార్టీల మధ్య ఎన్ని విభేదాలున్నా.. రాష్ట్ర సమస్య వచ్చేసరికి ఎంపీలం దరు ఏకమై కేంద్రంపై పోరాటం చేస్తారని తెలిపారు. ఇక్కడ కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా ఏకమవ్వాలని, అది మంచి సంప్రదాయమన్నారు. అయితే తాము చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని అడ్డుకునేందుకు మారీచు, సుబాహుల్లా, రాహుకేతువుల్లా అడ్డుపడుతున్నారని సీఎం మండిపడ్డారు.

### పాలన సాగింది ఆరు నెలలే..

ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినా.. పాలన చేసింది మాత్రం ఆరు నెలలేనని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కొత్తగా పెళ్లయిన వారికి ఆషాడం వచ్చినట్లుగా తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లోక్‌సభ ఎన్నికలు రావడంతో ఐదునెలల పాటు సచివాలయానికి రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వానికి ఐదేళ్లు ప్రజలు సమయమిచ్చారని, ఇంకా తమకు నాలుగేళ్ల సమయం ఉందన్నారు.

# రాష్ట్రంలో భూప్రకంపనలు

(మొదటి పేజీ తరువాయి)

కోట్లకుపైగా పెట్టుబడులను ఆకర్శించామని, దీని ద్వారా 5,200 మందికి ఉపాధి లభిస్తుందన్నారు.

### ఫిబ్రవరిలోపు అమర్‌రాజా శంకుస్థాపన

అమర్‌రాజా స్కిల్ డెవలప్‌మెంట్ ఫిబ్రవరిలోపు శంకుస్థాపన చేసే అవకాశం ఉందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీ అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జహీరాబాద్ నిమ్జ్‌కు సంబంధించి గత మా ప్రభుత్వంలో గీతారెడ్డి ప్రతిపాదన చేశారని, కానీ గత పదేళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలే దని మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర పారిశ్రామికశాఖ మంత్రి పీయూష్ గోయల్ చొరవతో త్వరలోనే ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. రూ.2,500 కోట్లతో పారిశ్రా మిక తయారీ జోన్‌ను ఏర్పాటు చేస్తున్నామ ని, దీంతో 2 లక్షల మందికి ఉపాధి అందించనున్నామని పేర్కొన్నారు. ఏఐ సమ్మిట్‌లో భాగంగా 20 కంపెనీలతో ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. అన్ని రంగాల్లో ఏఐని వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా 200 ఎకరాల్లో ఏఐ సిటీకి శంకుస్థాపన చేయనున్నామని తెలిపారు. మన మానవ వనరులను, నైపుణ్యాన్ని మనమే ఉపయోగించుకునే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల కట్టడిలో భాగంగా మిత్ర యాప్‌ను 8వ తేదీన సీఎం రేవంత్ ప్రారంభించనున్నారని చెప్పారు. టాస్క్ ద్వారా పదివేలకుపైగా విద్యార్థులకు ఈ మేనేజ్‌మెంట్‌పై శిక్షణ ఇచ్చినట్టు వెల్లడించారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే వారధిగా పనిచేసేందుకు డీట్‌ను అందుబాటు లోకి తీసుకొచ్చామని స్పష్టంచేశారు.

### నైపుణ్యాభివృద్ధికి స్కిల్ యూనివర్సిటీ

తెలంగాణ యువతలో నైపుణ్యాభివృద్ధి పెంపొందించేందుకు స్కిల్ వర్సిటీని ప్రారంభించామని మంత్రి తెలిపారు. ఇప్పటికే నాలుగు రంగాల్లో కోర్సులను ప్రవేశపెట్టామని, ఇటీవల పెద్దపల్లి సభలో మరో 7 స్కూళ్లను సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. వీటిలో స్కూల్ ఎంటం ప్రెన్యూరిషిప్, స్కూల్ ఆఫ్ ఏవియేషన్, స్కూల్ ఆఫ్ లైఫ్‌సైన్సెస్, స్కూల్ ఆఫ్ హెల్త్‌కేర్, స్కూల్ ఆఫ్ లాజిస్టిక్స్, స్కూల్ ఆఫ్ స్కూల్ ఆఫ్ మీడి యా, ఎంటర్‌టైన్‌మెంట్ వంటివి ఉన్నాయని తెలిపారు. దీంతోపాటు రెడింగ్‌టన్ ఇం డియా సంస్థ రూ.7 కోట్లతో ల్యాబ్‌ను, బజాజ్ ఆటో సంస్థ రూ.20 కోట్ల రోబోటిక్స్, ఆటోమేషన్ కార్యకలాపాలు ప్రారం భించేందుకు ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు. ఇటు వంటి మరిన్ని కంపెనీలతో త్వరలో ఎంవో యూ చేసుకుం టామని తెలిపారు. ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)లుగా రూపుదిద్దామని స్పష్టం చేశారు. ఏటీసీ ద్వారా 4200 మందికి శిక్షణ కూడా ఇస్తున్నామని పేర్కొన్నారు.

**ఆటోమొబైల్ కేంద్రంగా.. :** హైదరాబాద్‌ను ఆటోమొబైల్ రంగంలోనూ కేంద్రంగా నిలిపే లక్ష్యంతో ముందు కు



సాగుతున్నామని మంత్రి తెలిపారు. దీంతోపాటు గాలి కాలుష్యాన్ని నివారించేందుకు ప్రత్యేక పాలసీని అందుబాటులోకి తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. పబ్లిక్ ట్రాన్స్‌ఫోర్ట్‌లో మార్పు తీసుకొచ్చే విధంగా కర్బన ఉద్గారాల నివారణ కోసం ఆర్ అండ్ డీ సెంటర్ అభివృద్ధి చేయనున్నట్టు వెల్లడించారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలే పెద్ద ఎత్తున ఉపాధి కల్పిందనే ఉద్దేశంతో ఎంఎస్ఎంఈ పాలసీ తీసుకొచ్చామని తెలిపారు. ఈ పాలసీలో భాగంగా కొత్తగా 10 పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని వీటిలో 5 ఎంఎస్ఎంఈ పార్కులు ఉంటాయని స్పష్టం చేశారు. దీంతోపాటు మహిళలకు ప్రత్యేకంగా ఒక పారిశ్రామిక పార్కు కేటాయిస్తామని, ఇన్నోవేషన్ హబ్‌ను కూడా ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. నిర్మాణ రంగంలోని కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా రూ.370 కోట్లను 84 వేల కార్మికులకు వివిధ పథకాల ద్వారా అందించామని తెలిపారు. 1.28 లక్షల మంది నిర్మాణ కార్మికులకు నైపుణ్యంపై శిక్షణ అందించామని పేర్కొన్నారు. 7,35,357 మంది కార్మికులకు రూ. 231 కోట్లతో హెల్త్ స్క్రీనింగ్ చేపట్టినట్టు స్పష్టం చేశారు. అసంఘటిత రంగాల్లోని కార్మికులకు యాక్సిండెటల్ డెత్ ఇన్సూరెన్స్ స్కీం కింద ఒక్కొక్కరికి రూ.5 లక్షలు ఇచ్చే పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. 13.51 లక్షల మందికి లబ్ది చేకూ రింద న్నారు. పదేళ్లపాటు క్రీడల పట్ల నిర్లక్ష్యం జరిగిందని, దానిని మార్చడంతోపాటు మరింత పటిష్టం చేయాలని లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. పతకాలు సాధించిన వారికి నగదు ప్రోత్సాహకాలు ఇస్తున్నామని పేర్కొన్నారు.

### వేలాది మందికి ఉపాది..

రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములయ్యేందుకు ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలకు శ్రీధర్‌బాబు ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. 1539 యూనిట్లకు టీజీ ద్వారా ఆమోదం తెలిపి దాదాపు రూ. 6,347.59 కోట్ల పెట్టుబడితో 35, 724 మందికి ఉపాధి కల్పిం చామన్నారు. అదనంగా 791 యూనిట్లకు సంబంధించిన రూ. 9,240 కోట్ల తో 37, 588 మందికి ఉపాధి కల్పించే కంపెనీల ఏర్పాటు కాను న్నాయని పేర్కొన్నారు. వీటితోపాటు రాష్ట్రంలో రూ. 14, 433 కోట్లతో 8894 మందికి ఉపాధి కల్పించాలనే లక్ష్యం గా 16 మెగా ప్రాజెక్టులకు కేబినెట్ సబ్ కమిటీ ద్వారా అనుమతి ఇచ్చామని తెలిపారు. టీజీఐఐసీ ఆధ్వర్యంలో ఈ ఏడాది కాలంలో 8,379 కోట్ల పెట్టుబడి అంచనాతో 368 కంపెనీలకు వివిధ పారిశ్రా మిక పార్కుల్లో భూములు కేటాయించనున్నట్టు వెల్లడించారు.

# అల్లు అర్జున్‌పై కేసు

(మొదటి పేజీ తరువాయి)

(ప్రమాదకరంగా వ్యవహరించడం ద్వారా వేరే వ్యక్తులు గాయపడేందుకు కారణం కావడం) వంటి నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాన్ష్ యాదవ్ తెలిపారు. ఈ తరహా కేసుల్లో నేరం రుజువైతే గరిష్ఠంగా పదేళ్ల దాకా జైలు శిక్ష పడే అవకాశం ఉంది (గతంలో సల్మాన్‌ఖాన్‌పై పెట్టిన ఐపీసీ 304 సెక్షన్ బీఎన్ఎస్‌లోని సెక్షన్ 105తో సమానం). ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సంధ్య 70 ఎంఎం థియేటర్‌లో 'పుష్ప 2' సినిమా ప్రీమియర్ షో సందర్భంగా బుధవారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో రేవతి(39) అనే మహిళ మృతిచెందిన సంగతి తెలిసిందే. ఆమె కుమారుడు శ్రీతేజ్ పరిస్థితి విషమంగా ఉంది. ఈ తొక్కిసలాటలో మరికొంతమం దికి గాయాలయ్యాయి. ఈ ఘటనలో పోలీసుల వైఫ ల్యంపై విమర్శలు వెల్లువెత్తాయి. దాంతో పోలీస్ ఉన్నతాధికారులు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమిం చారు. గురువారం సాయంత్రం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో సెంట్రల్ జోన్ డీసీపీ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ప్రీమియర్ షో వీక్షించడానికి హీరో అల్లు అర్జున్ వస్తున్నట్లు సంధ్య థియేటర్ యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వలేదని.. హీరో థియేటర్‌లోకి ప్రవేశించడానికి అనువుగా ఉండేలా ప్రత్యేక ప్రవేశ ద్వారం ఏర్పాటు చేయలేదని డీసీపీ తెలిపారు. అభిమానులను నియంత్రించే ఏర్పాట్లుగానీ.. ముందస్తుగా ప్రత్యేక భద్రతా చర్యలుగానీ తీసుకోలేదని వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రైవేటు భద్రతా సిబ్బందితో థియేటర్ వద్దకు వచ్చిన అల్లు అర్జున్ నేరుగా థియేటర్‌లోకి వెళ్లకుండా సమీపంలోని క్రిస్టల్ హెూటల్ నుంచి ఓపెన్ టాప్ కారులో అభివాదం చేసుకుంటూ లోపలికి వచ్చారని.. ఆయన్ను చూడటానికి, సెల్ఫీలు దిగడానికి అభిమానులు పెద్ద ఎత్తున ఎగబడటం, వందలాది మంది ఒక్కసారిగా చొచ్చుకురావడంతో తొక్కిస లాట జరిగినట్లు విచారణలో తేలిందని డీసీపీ తెలిపారు. ఈ ఘటనలో మరణించిన రేవతి భర్త భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, విచారణ అనం తరం బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుం టామని స్పష్టం చేశారు. కాగా.. రేవతి మృతదేహానికి గురువారం సాయంత్రం పోస్ట్‌మార్టం పూర్తయ్యిందని చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ తెలిపారు. మృతదేహాన్ని వారి కుటుంబసభ్యులకు అప్పగించామని వివరించారు.

### పోలీసుల వైఫల్యంపై విమర్శలు

హీరో రాకపై తమకు ముందస్తు సమాచారం లేదని పోలీసులు చెబుతున్నప్పటికీ.. తాము సమాచారం ఇచ్చామని థియేటర్ సిబ్బంది చెబుతున్నట్టు సమా చారం. పుష్ప మొదటి భాగం విడుదల సమయంలో కూడా అల్లు అర్జున్ ఇలాగే ఓపెన్ టాప్ కారులో అందరికీ అభివాదం చేస్తూ థియేటర్‌కు వచ్చారని.. ఆ విషయం తెలిసీ పోలీసులు ఈసారి కనీస జాగ్రత్తలు తీసుకోలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.





# పిర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

**బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు..!**

**పాల్గొన్న కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి..!**

వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 05 మేడిపల్లి : పీర్జాదిగుడా మున్సిపల్ కార్పొరేషన్ ప్రథమ పౌరులు మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సాయి సురక్ష వృద్ధ ఆశ్రమంలో పండ్లు మరియు బ్రెడ్ ప్యాకెట్స్ లను వృద్దులకు అందించారు ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, కార్పొరేటర్లు మహేష్,మధుసూదన్ రెడ్డి,మాధావిరఘుపతి రెడ్డి,కో ఆప్షన్ నదియజవిద్ ఖాన్, కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి,మహిళ అధ్యక్షరాలు నిర్మల మరియు బిఆర్ఎస్ పార్టీ పెద్దలు,కార్యకర్తలు,పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఐఐటీ బాంబే టెక్ ఫెస్ట్‌లో పోటీపడనున్న గీతం విద్యార్థులు


### అంతర్జాతీయ వేదికపై ఐదు మోడళ్లతో పోటీకి సిద్ధం



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: ఓ అంతర్జాతీయ వేదికపై తమ ఇంజనీరింగ్ నైపుణ్యాలు, సృజనాత్మకతను ప్రదర్శించడానికి గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు సన్నద్ధం అవుతున్నారు. ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ-బాంబే ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్న టెక్ ఫెస్ట్-2024లో తమ ప్రతిభను చాటేందుకు గీతం ఇన్నోవేషన్ సెంటర్ కు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థుల బృందం తమ అత్యాధునిక ప్రాజెక్టులను ప్రదర్శించడానికి సిద్ధమవుతోంది. భారతీయ విద్యార్థులలో అంతర్లీనంగా ఉన్న ప్రతిభా పాటవాలను వెలితీసి, వాటిని ప్రదర్శించడానికి ఓ వేదికను అందించే లక్ష్యంతో 1998లో ఐఐటీ బాంబే టెక్ ఫెస్ట్ శ్రీకారం చుట్టుకుని, ప్రపంచ వ్యాప్తంగా పాల్గొనేవారిని ఆకర్షిస్తోంది. ఐక్యరాజ్య సమితి అంగాలైన యునెస్కో, యునిసెఫ్ లతో పాటు సెంటర్ ఫర్ ఎన్విరాన్ మెంట్ ఎడ్యుకేషన్ (సీఈఈ) వంటి సంస్థల ప్రోత్సాహంతో, శాస్త్రీయ, సాంకేతిక పురోగతిని ప్రోత్సహిస్తోంది.

గీతం ఐసీ బృందం ఐదు ఉత్తేజకరమైన కార్యక్రమాలలో పోటీపడి, తమ ప్రాజెక్టుల ద్వారా ఇంజనీరింగ్ నైపుణ్యం, సృజనాత్మకతను ప్రదర్శించనుంది. వేగం, చురుదనం కోసం రూపొందించిన తేలికపాటి కార్బన్ ఫైబర్ డ్రోన్ తో ఎఫ్ పీవీ రేసింగ్‌బీ ఎనిమిది సెన్సర్ ఐఆర్ శ్రేణిని కలిగి ఉన్న తెలివైన రోబోట్ తో మెష్ మెరైజ్‌బీ నిర్దుష్ట లక్ష్యం-పోటీల కోసం రూపొందించిన బహుముఖ గ్రిప్పర్ రోబోట్ తో కోజ్ మో క్లెంచ్‌బీ ఏరోమోడిలింగ్ పోటీల కోసం రూపొందించిన నమూనాతో ఫిక్స్ డ్-వింగ్ ఎయిర్ క్రాఫ్ట్‌బీ వెయ్యి కిలోవాట్ మోటారు, త్రీడీ ప్రింటెడ్ 35 మిల్లీమీటర్ల ప్రొపెల్లర్ తో హై-స్పీడ్ వాటర్ నావిగేషన్ బోట్ తో రేసింగ్ వంటి ఐదు ప్రధాన విభాలలో గీతం ఐసీ బృందం పోటీపడుతోంది. ప్రతిష్టాత్మక పోటీలకు సన్నద్ధమవుతున్న ఐసీ బృందాన్ని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ తదితరులు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఐఐటీ బాంబేలో అద్భుతమైన ప్రదర్శన చేయడం మాత్రమే కాకుండా అమూల్యమైన అనుభవాలు, బలమైన విశ్వవ్యాప్త పరిచయాలతో తిరిగి రావాలని వారు ఆకాంక్షించారు. ఈ ప్రతిష్టాత్మక పోటీలలో గీతం విద్యార్థులు పాల్గొనడం, వాస్తవ ప్రపంచ సవాళ్లను స్వీకరించడానికి విద్యార్థులను సిద్ధం చేస్తూ, సాంకేతికతలో ఆవిష్కరణలు, శ్రేష్ఠతను పెంపొందించడంలో విశ్వవిద్యాలయం నిబద్ధతను చాటిచెబుతోంది.

## ప్రమాదకర కరెంటు స్తంభం తొలగించాలి: స్థానిక రైతులు



ఇబ్రహీంపట్నం: డిసెంబర్ 5 వాయిస్ టుడే: మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ పంట పొలంలో ప్రమాదకరంగా కరెంటు స్తంభం భయంతో రైతులు. ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో వ్యవసాయ పొలంలో ప్రమాదకరంగా మారిన 11 కెవి విద్యుత్ స్తంభం ఒక వైపుగా వరగడంతో ఎప్పుడు విరిగి పడుతుందనే భయంతో అక్కడి రైతులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే విద్యుత్ అధికారులు చర్యలు చేపట్టి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని రైతులు అధికారులను కోరుతున్నారు. అలాగే ఫిరంగినాల పారుతున్న ప్రాంతంలో ఇనుప స్తంభాలు ఉండడంతో ఇండక్షన్ రావడంతో రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారని ఇనుప స్తంభాలను తొలగించి వాటి స్థానంలో సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం



ఇబ్రహీంపట్నం: డిసెంబర్ 5 వాయిస్ టుడే: ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపిన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం. గురువారం స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నివాసంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ పాలకవర్గం సభ్యులు, మర్యాదపూర్వకంగా కలిసి తమ ఎన్నికకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేసి, మార్కెట్ అభివృద్ధికి దోహదపడాలని కోరడం జరిగింది. నూతనంగా ఎన్నికైన వ్యవసాయ కమిటీ పాలకవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ రైతులకు సాయసహకారాలు అందించాలని, సకాలంలో అందుబాటులో ఉంటూ, వారికి ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా చూడాలని తెలిపారు. రైతుల పట్ల తాను ఎప్పుడు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, రైతులకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తూ రైతుల సంక్షేమం కొరకై పనిచేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు, రాచర్ల వెంకటేశ్వర్లు, మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భరత్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు నాయకులు పలువురు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అధ్వర్యంలో..

# కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ





**భక్తజన సంద్రంతో, అయ్యప్ప శరణుఘోషతో మారుమోగిన జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్**

**భారీ సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప స్వాములు**

**భక్త సంద్రంలో ముంచిన భజన గీతాలహరి**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: స్వామియే శరణమయ్యప్ప.. హరి హరి వాసనే. శరణమయ్యప్ప అంటూ వేలాదిమంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ మార్మోగింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు.

అభ్యంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా.. దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయమానంగా తీర్చిదిద్దారు. శబరిమలై అయ్యప్ప స్వామి దేవాలయం నుండి వచ్చిన ప్రత్యేక పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పడిపూజ కార్యక్రమాలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్విరామంగా కొనసాగాయి. ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వంగా సుందరంగా రంగురంగుల పువ్వులతో అలంకరించారు. ముందుగా శ్రీ విఘ్నేశ్వర, శ్రీ సుబ్రమణ్యస్వామి, శ్రీ అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీఅయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం, నెయ్యాభిషేకం, నిర్వహించారు. పదునెట్టంబడిపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వాముల పెటతుల్లి భక్తులను ఆకట్టుకుంది. అనంతరం పదునెట్టంబడిపై దీపాలు వెలిగించారు.సుమారు 10 వేల మంది భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, వివిధ పార్టీల రాష్ట్ర నాయకులు, అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు, భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘట్కేసర్ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బొక్క సంజీవరెడ్డి

### నా విజయానికి సహకరించిన వజ్రేష్ యాదవ్, మలిపేద్ధి సుధీర్ రెడ్డి, హరివర్ధన్ రెడ్డి కి కృతజ్ఞతలు



వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 05 ఘట్కేసర్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల భాగంగా ఘట్కేసర్ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో రెండోసారి విజయం సాధించిన బొక్క సంజీవరెడ్డి. గత రెండు నెలల ముందు జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో ఘట్కేసర్ మున్సిపల్ లో ముగ్గురు వ్యక్తులు పోటీలో నిలువగా నిన్న సాయంత్రం ఫలితాలు వెల్లడించారు ఈ ఫలితాల్లో బొక్క సంజీవరెడ్డి అధ్యక్షులుగా గెలుపొందారు. బొక్క సంజీవరెడ్డి మాట్లాడుతూ గతంలో పార్టీ అధికారంలో లేకున్నా యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉంటూ పార్టీ పిలుపునిచ్చిన ప్రోగ్రామ్లలో చురుగ్గా పాల్గొని యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయడం జరిగింది. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలు పార్లమెంటు ఎన్నికల అభ్యర్థుల విజయానికి కృషి చేయడం జరిగిందని యువజన కాంగ్రెస్ ఎన్నికలు నాకు సహకరించిన మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపేద్ధి సుధీర్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ పావని జంగయ్య యాదవ్, ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాలు యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్ట్ మంచేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,యువజన కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## పారిశుద్ధ్య కార్మికుల సేవ అభినందనీయం

### బోడుప్పల్ మేయర్ అజేయ్

వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 05 బోడుప్పల్ : గురువారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పారిశుధ్య మహిళలకు చేతి గ్లౌజ్లు, మాస్కులు సేఫ్టీ జాకెట్లను అందించిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశుద్య కార్మికుల సేవలు ఎనలేనివని కొనియాడారు ఈ కార్యక్రమంలో కమిషనర్, మున్సిపల్ అధికారులు పాల్గొనడం జరిగింది.




## అంబర్పేట్ శ్రీరమణ థియేటర్ లో అల్లు అర్జున్ ఫ్యాన్స్ గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో సంబరాలు

అంబర్ పేట:- డిసెంబర్ 05బీ( వాయిస్ టూ డే) పుష్ప 2 వరల్డ్ వైడ్ రిలీజ్ సందర్భంగా అంబర్పేట్ శ్రీ రమణ థియేటర్ వద్ద అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో అభిమానులు బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ ఇప్పుడు అంతా పుష్ప 2 మానియా నడుస్తుందని పుష్ప 2. అన్ని రికార్డులు బద్దలు కొడుతుందని... అల్లు అర్జున్ ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంబరాల్లో అల్లు అర్జున్ ఫ్యాన్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

ఇబ్రహీంపట్నం: డిసెంబర్ 5 వాయిస్ టుడే: రంగారెడ్డి జిల్లాలోని రాజేందర్ నగర్ ఈవీఎం గోడౌన్స్ ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని గదులను కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భాంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం భద్రపరిచిన గోడౌన్ ను వారి సమాక్షంలో సీల్ వేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహశీల్దార్, వేర్ హౌస్ ఇంచార్జీ బొమ్మ రాములు, రాజవర్ధన్ రెడ్డి ఎలక్షన్ సుపరిటెండెంట్, కె. రఘు టెక్నికల్ మానేజర్ రంగారెడ్డి, సంబంధిత అధికారులు, కాంగ్రెస్, బిఆర్ ఎస్, బిజెపి, సిపి ఐ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# బండ మైసమ్మ నగర్‌ను అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



సికింద్రాబాద్, డిసెంబర్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): బండ మైసమ్మ నగర్ ను అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం బన్సీలాల్ పేట డివిజన్ బండ మైసమ్మ నగర్ లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలో నూతనంగా నిర్మిస్తున్న సీ.సీ రోడ్లను పరిశీలించడంతో పాటు స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనులు నాణ్యతతో జరిగే విధంగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. 71 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న రోడ్లు తిరిగి 30 సంవత్సరాల వరకు ఉంటాయని చెప్పారు. రోడ్ల నిర్మాణం చేపట్టక ముందే సీవరేజ్, వాటర్ లైన్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని చెప్పారు. వాటర్ వర్క్స్, ఇంజనీరింగ అధికారులు సమన్వయం తో వ్యవహరించి పనులు జరిగేలా చూడాలని అన్నారు. మీ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించాల్సిన బాధ్యత మీపై కూడా ఉందని బస్తీ ప్రజలకు సూచించారు. బస్తీ ప్రజలు అంతా కలసి మెలసి ఉండాలని, మీకు ఏ సమస్య ఉన్నా పరిష్కరించడానికి తాను ఉన్నానని స్పష్టం చేశారు. వర్షాకాలంలో ఎగువ నుండి తమ బస్తీకి నీరు వస్తుందని, తాము ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సమస్య పరిష్కారానికి వర్షపునీరు భూమిలోకి ఇంకిపోయే విధంగా ఇంకుడు గుంత నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. బస్తీని ఆనుకొని ఉన ఖాళీ స్థలంలో వ్యర్థాలు పోస్తున్నారని, ఇబ్బందికరంగా ఉందని పేర్కొనగా స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బస్తీ ప్రజల అవసరాలకు ఉపయోగపడే విధంగా ఆ స్థలంలో అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ కుర్మ హేమలత, డీ.సీ సమ్మయ్య, డిప్యూటీ ఈ.ఈ ఆంజనేయులు, వాటర్ వర్క్స్ అధికారి ఆంజనేయులు, శానిటేషన్ డీ.ఈ , బి.ఆర్.ఎస్ అద్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్ కుమార్, వెంకట్, అబ్బాస్, బస్తీ అద్యక్షుడు మోహన్ రావు, నాగరాజు, శ్రీనివాస్, బాలరాజ్ తదితరులు ఉన్నారు.



## రైల్వే ట్రేడ్ యూనియన్ గుర్తింపు సంఘ ఎన్నికలు

సికింద్రాబాద్, డిసెంబర్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ రైల్వే కోచింగ్ డిపోలో సౌత్ సెంట్రల్ రైల్వే ట్రేడ్ యూనియన్ గుర్తింపు సంఘ ఎన్నికల పోలింగ్ గురువారం జరిగింది. సాయంత్రం 6 వరకు పోలింగ్ జరుగగా, ఐదు ట్రేడ్ యూనియన్లు పోటీలో ఉన్నాయి. ఇందులో ఎస్సీఆర్ఆఎస్ ఎస్సీఆర్ఎంయూ సంఘాలు ప్రధానంగా గట్టి పోటీనిస్తున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు. సంఘ జనరల్ సెక్రెటరీ మర్రి రాఘవయ్య పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. సౌత్ సెంట్రల్ రైల్వే పరిధి కింద మొత్తం 78434 ఉద్యోగ సిబ్బంది ఓటర్లు ఉన్నారు. సికింద్రాబాద్ రైల్వే కోచింగ్ డిపో పోలింగ్ కేంద్రంలో మొత్తం 917 ఓటర్లు ఉన్నారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈనెల 11న ఉంటుందని ఎన్నికల పరిశీలకులు తెలిపారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ బ్రాంచీ సెక్రటరీ విజయ్ కుమార్, వర్కింగ్ చైర్మన్ జేఎల్ ప్రకాష్, వైస్ చైర్మన్ ఎన్.శ్రీకాంత్, డివిజనల్ ప్రెసిడెంట్ కొత్త మురళి, డివిజన్ సెక్రటరీ ప్రభురాజ్ వైస్ చైర్మన్ ముస్తాక్ అలీ, అసిస్టెంట్ సెక్రటరీ, రెహమాన్,మాధవ్, యూత్ కోఆర్డినేటర్ డీఎన్ రెడ్డి, జీ.రాజేశ్, జీపీ రమణ మూర్తి, నయిమ్ నర్సింగ్ రావు, ఆంజనేయులు, తిరుమలేశ్, సత్యనారాయణ, ఎండీ షహీర్ పాల్గొన్నారు.



## విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదులు పరిష్కారం కాకపోతే తమ ఫోరం ద్వారా తగిన న్యాయం పొందవచ్చు

## సి జీ ఆర్ ఫోరం

సికింద్రాబాద్, డిసెంబర్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యుత్ వినియోగదారులు తమ ఫిర్యాదులు పరిష్కారం కాకపోతే తమ ఫోరంను సంప్రదించడం ద్వారా తగిన న్యాయం పొందవచ్చని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సిజీఆర్ ఫోరం) చైర్పర్సన్ బి. లలిత అన్నారు. గురువారం సికింద్రాబాద్ సర్కిల్, ప్యారడైజ్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం వద్ద ఫోరం ఆధ్వర్యంలో 'ప్రత్యేక కోర్టు' నిర్వహించారు. సీజీఆర్ఎఫ్ మెంబర్ టెక్నికల్ కె.శోభారాణి, ఇండిపెండెంట్ మెంబర్ వి. అనిర్రెడ్డిలు పలువురు వినియోగదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫోరం చైర్పర్సన్ బి.లలిత మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయం, హెచ్చు తగ్గులు, మీటర్లు, బిల్లుల సమస్యలు, ట్రాన్స్ ఫార్మర్, కేటగిరిల మార్పు, ఇతర విద్యుత్ సమస్యలకు సంబందించిన వినియోగదారులు తమ ఫోరంకు చెప్పవచ్చని అన్నారు. ఇందుకోసం తెలకాగితంపై ఫిర్యాదును రాసి, విద్యుత్ బిల్లును జత చేసి, వ్యక్తిగతంగా లేదా ఆన్లైన్లో గాని, ఈమెయిల్ ద్వారా లేదా పోస్టో కూడా తమకు పంపవచ్చని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ గోపయ్య, డీఈలు సిహెచ్.బ్రహ్మానందం, రమణారావు, ఏడీఈలు దుర్గాప్రసాద్, రమణయ్య, ఆది నారాయణ, ఏఈలు పాల్గొన్నారు.

## ఓయూ ఇంటర్ యూనివర్సిటీ బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో పి.అఖిల్‌కు గోల్డ్ మెడల్



సికింద్రాబాద్, డిసెంబర్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓయూ ఇంటర్ యూనివర్సిటీ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ లో పి.అఖిల్ గోల్డ్ మెడల్ సాధించాడు. ఐవి రావు బాక్సింగ్ అకాడమీలో కోచ్ సత్యనారాయణ వద్ద శిక్షణ పొందుతున్న అఖిల్ పంజాబ్ రాష్ట్రంలో జరగనున్న ఆల్ యూనివర్సిటీస్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికయ్యారు. తార్నాకలోని రైల్వే డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న అఖిల్ పోటీలకు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యార్థులు ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు.ధ




## మల్లాపూర్ ఐదవ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగ జయంత్ గౌడ్

సికింద్రాబాద్, డిసెంబర్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): మల్లాపూర్ ఐదవ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా మెరుపులు జయంత్ గౌడ్ 268 ఓట్ల అధిక మెజారిటీతో ఎన్నికవడం జరిగింది. ఈ సందర్భంగా జయంత్ గౌడ్ మాట్లాడుతూ ఓటు వేసిన ప్రతి ఒకరికి పేరు పేరు ధన్యవాదములు తెలిపారు. గెలుపు కి కృషి చేసిన పార్టీ నాయకులకి, మిత్రులకు సోదరులందరికి రుణపడి ఉంటా అని తెలిపారు.ఈ కార్యక్రమం లో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్,మెరుపుల బాలరాజు గౌడ్,రూపేందర్ రెడ్డి,గడ్డం వినేష్ యాదవ్, రాంపల్లి సాయి, మధు యాదవ్, టిల్లు గౌడ్, వినోద్ యాదవ్, తోపు సాయి గౌడ్,వర్మ,ప్రీతం, సాహిల్,ప్రణీత్, అఖిల్ తదితరులు పాలుగోన్నారు.




## దేశవ్యాప్తంగా కులగణన జరగాలి

### జంతర్ మంతర్‌లో జాతీయ ఓబీసీ మహాధర్నాలో కుందారం గణేష్ చారి

సికింద్రాబాద్, డిసెంబర్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో ఏ విధంగా కులగణన జరుగుతున్నదో అదే విధంగా 29 రాష్ట్రాల్లో కులగణన జరగాలని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కులగణన జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఢిల్లీలోని జంతర్ మంతర్ లో జాతీయ ఓబీసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా కులగనున్న చేపట్టాలని డిమాండ్ చేస్తూ మహా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీహార్ ఎంపీ పప్పు యాదవ్, మాజీ ఎంపీ రాపోలు ఆనంద్ భాస్కర్, వి హనుమంతరావు, జాజుల శ్రీనివాస్ గౌడ్, శంకర్ రావు, బాలగౌని బాల్ రాజు గౌడ్ తో కలిసి కుందారం గణేష్ చారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి గణేశ్ చారి మాట్లాడుతూ 78 సంవత్సరాలైనా కూడా బీసీలు ఓబీసీలు వెనుకబడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్న పాలకుల దృష్టి బీసీల అభివృద్ధి మీద లేకపోవడం బాధాకరమన్నారు. ప్రపంచానికి ఎదురెళ్లి పరిగెత్తుతున్నామని చెప్పుకుంటున్న పాలకులు దేశంలో బీసీలు ఇంకా అట్టడుగున స్థాయిలో ఉండడానికి కారణం ఎవరని ప్రశ్నించారు. బీసీ లోని అనేక కులాలకు చేయూత లేకపోవడంతో వృత్తి కనుమరుగు అయ్యే ప్రమాదం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయంగా ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కనీసం ఇప్పుడైనా బీసీ కులగణను జరిపి వాటా తేల్చాలని డిమాండ్ చేశారు. బీసీల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ప్రభుత్వం వెంటనే ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు. దేశంలో ఉన్న అన్ని జంతువుల లెక్కలు తీస్తున్నప్పుడు బీసీల జనాభా ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి దేశవ్యాప్తంగా కులగణన చేసి బిసిలకు న్యాయం చేస్తూ రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తీవ్రస్థాయిలో ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల శ్రీనివాస్, తాటికొండ విక్రమ్ గౌడ్, శేఖర్ సాగర్, దానకర్ణ చారి, పాండు తదితరులు పాల్గొన్నారు.

## గుల్ మోహార్ పార్క్‌కు జాతీయ స్థాయిలో అవార్డు హర్షణీయం

### పీఏసీ చైర్మన్‌బీ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



శేరిలింగంపల్లి, డిసెంబర్ 5(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా లోని సెంటినరి కన్వెన్షన్ సెంటర్ ఆడిటోరియంలో జరిగిన 11 వ నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ రెసిడెంట్ అసోసియేషన్ వేడుకలలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్ మోహర్ పార్క్ కు జాతీయ స్థాయి అవార్డ్ వచ్చిన శుభసందర్భంగా గుల్ మోహర్ కాలనీ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులను పీఏసీచైర్మన్ అరికెపూడి గాంధీ శాలవతో సత్కరించి సన్మానించారు. ఈ మేరకు గుల్ మోహర్ పార్క్ కాలనీ కు జాతీయ స్థాయిలో అవార్డు రావడం చాలాసంతోష కరమైన విషయమని అభినందించారు. గుల్ మోహర్ పార్క్ కు జాతీయ స్థాయిలో అవార్డు రావడం గొప్ప విషయమని, పార్క్ ను జాతీయ స్థాయిలో గుర్తింపు కు తీసుకురావడానికి కృషి చేసిన కాలనీ అసోసియేషన్ ప్రతినిధులను, కాలనీ వాసులు ప్రత్యేక అభినందించారు. కాలనీ అసోసియేషన్ అందరి సమిష్టి కృషి తో అవార్డు వచ్చిందని , ఇతర కాలనీ వాసులకు ఆదర్శంగా నిలిచని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు. పార్క్ లో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం లో పల్లెటూరి వాతావరణం తో అన్ని రకాల పక్షులతో అలరిస్తు ప్రజలందరికి ఆహ్లాదం పంచుతుంది అని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని, అసంపూర్తిగా మిగిలిన సీసీ రోడ్లు , డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణం పనులు త్వరలోనే చేపడుతామని, కాలని అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుల్ మోహర్ కాలనీ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రెసిడెంట్ షేక్ ఖాసీం, జనరల్ సెక్రెటరీ ఆనంద్ కుమార్, వైస్ ప్రెసిడెంట్లు మోహన్ రావు, ప్రభాకర్ చారి, జాయింట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, మెంబర్ విల్సన్, సత్యనారాయణ, కిరణ్, వెంకట్ రెడ్డి, నరేష్, కృష్ణం చారి జాయింట్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది: రాణి రుద్రమదేవి

జూబ్లీహిల్స్ డిసెంబర్ 5( వాయిస్ టుడే): రహేమాత్ డివిజన్ కార్మిక నగర్ లోని.. బిజెపి పార్టీ ఆధ్వరంలో సభ నిర్వహించారు.. ఈ సభకి ముఖ్య అతిథులుగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి.. మాజీ ఎమ్మెల్సీ ఎమ్ . రాంచందర్ రావు.. జూబ్లీహిల్స్ ఇంచార్జ్ లంకల దీపక్ రెడ్డి వారు మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల వేళ 100 రోజుల్లో 6 గ్యారంటీలు, పదాలలో 66 వాగ్దానాలు 5 ఏళ్ల పదవీకాలంలో మ్యానిఫెస్టో హామీలను నెరవేరుస్తామని ప్రజలను మభ్యపెట్టి, ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ ఒక్క గ్యారంటీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయక ప్రజలను మాయ మాటలు చెప్పి ఎన్నికల ప్రచారంలో సోనియా గాంధీ. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, పీసీసీ అధ్యక్షుడి హోదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతలు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, డిక్లరేషన్లన్నీ నీటి మీద రాతలే అయ్యాయి. సోనియా గాంధీ స్వదస్తూరీతో తెలంగాణ ప్రజలకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు కూడా బూటకంగానే మిగిలిపోయాయి. నిరంకుశ పాలనకు స్వస్తి చెప్పి, ప్రజాస్వామిక పాలన అందిస్తామన్న కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోని మొదటి పాయింటుకే దిక్కు లేకుండా పోయింది. నియామక పరీక్షలపై ఆందోళన వ్యక్తం చేసిన నిరుద్యోగులు, గ్రూప్స్ అభ్యర్థులపై దాడులు. అశోక్ నగర్ దిగ్బంధం.. రేవంత్ సర్కార్ చెప్తాన్న ప్రజల ఆకాంక్షలా? ఆందోళనలు అడ్డుకునే పోలీసులే ఆందోళనకు దిగారంటే రేవంత్ రెడ్డి పాలన ఎంతటి నిరంకుశత్వంగా సాగిందో అర్థం చేసుకోవచ్చు. దీనికి తోడు హైడ్రా, మూసీ ప్రక్షాళన, భూసేకరణ పేరిట పేదల ఇండ్లు కూలగొడుతున్నారు. తెలంగాణ ప్రజలు 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో అమభవించిన కష్టాలను గత ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వంలో అనుభవిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో. రహమత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు కనకరాజు జూబ్లీహిల్స్ అసెంబ్లీ కన్వీనర్ కుంభాల గంగరాజు ప్రేమ్ కుమార్.. భరత్.కోలన్ సత్యనారాయణ. రతన్ కుమార్. లక్ష్మణ్ మల్లేష్ గుప్తా. బోరబండ అధ్యక్షుడు కొత్త వెంకటేష్.. షర్మిల. కుమార్ నాయక్. సతీష్ చారి. ఇతర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాయపడ్డ కాంగ్రెస్ కార్యకర్తను బాబ్జిరావును పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్



కూకట్‌పల్లి, డిసెంబర్ 5(వాయిస్ టుడే) గత మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లి రాందేవ్ రావ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బాబ్జీరావును గురువారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పరామర్శించారు. బాబ్జి ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి సీఈవో యోబును వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాణాపాయ స్థితి లేదని బాబ్జి కోరుకుంటున్నారని ఆసుపత్రి వర్గాలు తెలిపారు. . ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇతర రోగులను రమేష్ పరామర్శించారు. తమ ఆసుపత్రిలో అన్ని వైద్య విభాగాల్లో అతి తక్కువ ఖర్చుకే వైద్య సేవలు అందిస్తున్నట్టు ఈ సందర్భంగా యోబు రమేష్ కు వివరించారు. ఆసుపత్రి డాక్టర్ కమలాకర్ తో రమేష్ సమావేశ మయ్యారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. రమేష్ వెంట పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివ చౌదరి, బచ్చు మల్లీ, రమణ, మధు, నలిని కాంత్, సంధ్య తదితరులు పాల్గొన్నారు

# మంత్రి దామోదర రాజనర్సింహకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్




భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి పుష్పగుచ్చమిచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బర్రె జహంగీర్ మాట్లాడుతూ..ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న దామోదర్ రాజనర్సింహ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా వైద్యశాఖలో తనదైన ముద్రను వేస్తు ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే వ్యక్తి దామోదర రాజనర్సింహ అని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, మరిన్ని జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే వైద్య శాఖలో సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టి నిరుపేదలకు మెరుగైన ఉచిత వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో ప్రణాళికలు రచించి రూపకల్పన చేసి అమల్లోకి తీసుకొచ్చారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ ఉచిత వైద్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడంతో పాటు కొత్తగా 163 చికిత్సలను వర్తింప జేసేలా చర్యలు తీసుకున్నారు. ఆరోగ్య శాఖలో 7750 పోస్టులను భర్తీ చేసి, నియామాకలు జరిపారు. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్ మెంట్ బోర్డు ద్వారా 6494 పోస్టులకు నోటిఫికేషన్‌లను విడుదల చేసి, భర్తీ ప్రక్రియ కొనసాగుతున్నది. రాష్ట్ర వ్యాప్తంగా 8 ప్రభుత్వ మెడికల్ కళాశాలు, హస్టళ్లను, 16 నర్సింగ్ కళాశాలలు, 28 పారా మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తీసుకొచ్చారని కొనియాడారు. ఇంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం "తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేరవేర్చడంలో దామోదర్ రాజనర్సింహ కీలకంగా వ్యవహరించారని ఆయన తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమం కొనసాగుతున్న సందర్భంలో ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీకి రాష్ట్ర ఏర్పాటు అవశ్యకతను, ఇక్కడి ప్రాంత ప్రజల ఆకాంక్షను ప్రజంటేషన్ రూపంలో వివరించి సోనియా గాంధీని ఒప్పించగలిగిన వారిలో దామోదర్‌ది ప్రత్యేక గుర్తింపనే చెప్పవచ్చని ఆయన పేర్కొన్నారు యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పడిగల ప్రదీప్, సయ్యద్ ముల్తానిషా, హీరకార్ శ్రీనివాస్ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## కమలానగర్ డబుల్ బెడ్ రూమ్ వాసులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

జూబ్లీహిల్స్ 5 డిసెంబర్ (వాయిస్ టుడే) రహ్మత్ నగర్ డివిజన్ కమలానగర్ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల కల నెరవేరింది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం లబ్ధిదారులు తమ సొంత గృహాలు వదిలేసి గత కొన్ని ఏండ్లుగా అద్దె గృహాలలో నివసించేవారు. అయితే అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు ఇప్పించేందుకు రహ్మత్ నగర్ కార్పొరేటర్ CN రెడ్డి అవిశ్రాంతం గా కృషి చేశారు. గురువారం రోజున హైదరాబాద్ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ , మేయర్ గద్వాల విజయలక్ష్మి గారు,కార్పొరేటర్ CN రెడ్డితో కలిసి 44 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో సికింద్రాబాద్ ఆర్డీవో( RDO) సాయిరాం., ఖైరతాబాద్ ఎమ్మార్వో (MRO) నయీముద్దీన్ బొరబండ కార్పొరేటర్ బాబా ఫాసియుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమలా నగర్ డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి ను శాలువా కప్పి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలా నగర్ వాసులు, రహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలు పాలొగొన్నారు.



## కూకట్ పల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైనా ఎండి సలీంను సత్కరించిన శేరిసతీష్ రెడ్డి

కూకట్‌పల్లి, డిసెంబర్ 5(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎండి సలీం ఎన్నికల్లో గెలుపొందారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా ఎన్నికల్లో ఆరిఫ్ వైస్ ప్రెసిడెంట్ గా, మేడ్చల్ జిల్లా సెక్రెటరీగా కృష్ణ, యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందారు. ఈ సందర్భంగా వారిని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ్ స్టేట్ కోఆర్డినేటర్ జిట్టా సునీల్ యాదవ్, 115 డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మొయిజ్, చంద్రశేఖర్, రాహుఫ్ తదితరులు పాల్గొన్నారు.




## ఈ నెల 7న ఆటో,టాక్సీ,వ్యాన్, క్యాబ్‌ల రాష్ట్రవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయండి

కూకట్‌పల్లి, డిసెంబర్ 5(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ మండల పరిధిలోని శ్రీ శ్రీ నగర్ ఏఐటీయూసీ,సీఐటీయూ వామపక్షాల ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో సీపీఐ ఆఫీస్ కార్యాలయంలో డిసెంబర్ 07 న ఆటో,టాక్సీ, వ్యాన్,క్యాబ్ ల రాష్ట్ర వ్యాప్త బంద్ నీ జయప్రదం చెయ్యాలని గోడ పత్రికలను ఏఐటీయుసీ, సీఐటీయుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కూకట్ పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ, సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ లు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన మహాలక్ష్మి పథకం ఫ్రీ బస్ తో నష్ట పోయిన ఆటో డ్రైవర్లు ను ఆదుకోవాలని అన్నారు. ఆటో, క్యాబ్ డ్రైవర్ లకు సంవత్సరానికి రూ.15 వేలు ఇవ్వాలని, ఆటో రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు దావీద్, చారి, రాజు,రాములు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు సగం- బీసీలకు సగం..

### బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడుడిమాండ్




వరంగల్ ( వాయిస్ టుడే ): జనాభాలో బీసీలు సగం ఉన్నారని, అన్నింటిలోనూ బీసీలకు సగం వాటా ఇవ్వాలని ఇదే బీసీ హక్కుల సాధన సమితి నినాదం అని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. గురువారం నాడు వరంగల్ జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన బిసి హక్కుల సాధన సమితి జిల్లా మహాసభలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలని, జనాభా దాబాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని అలాగే బడ్జెట్లో కూడా బీసీల సంక్షేమానికి సగభాగం కేటాయించాలని, బీసీ విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలనిరాష్ట్ర వ్యాపితంగా ఉన్న బీసీ గురుకుల పాఠశాలలకు కళాశాలలకు సొంత భవనాలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా ఎంబీసీ కులాల వారిని గుర్తించి వారికి ప్రత్యేక రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని వారి పిల్లల చదువుల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా సిపిఐ సహాయకార్యదర్శి పనాస ప్రసాద్,మాట్లాడుతూ.. దేశంలో సగానికి పైగా ఉన్న బీసీల మధ్య ఐక్యత ఏర్పడితే రాజ్యాధికారం సిద్ధిస్తుందని.తద్వారా బీసీలకు అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చవచ్చని స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తయినప్పటికీ అధిక జనాభా కలిగిన బీసీలు పాలితులు గానే మిగిలిపోయారని పూలే ఆశయ సాధన కోసం అందరూ అంకితం కావాలని ఆయన ఉద్ఘాటించారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా నిర్మాణ బాధ్యులు పంజాల రమేష్ ప్రసంగించగా చిట్యాల సువర్ణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు చింతకింది కుమారస్వామి వలబోజి వెంకన్న బుస రవీందర్ బొట్ల శ్రీనివాస్ మేడిగ అశోక్ ఇల్లందుల సాంబయ్య,ఆరే రాజు, మెరుగు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఇసంపెల్లి క్రాంతి కుమార్



వాయిస్ టుడే, హనుమకొండ: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గ్రేటర్ వరంగల్ 11వ డివిజన్ పోతన నగర్ కు చెందిన క్రాంతి కుమార్ ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికలు సెప్టెంబర్ లో మొదలై నెల రోజుల పాటు అంతర్జాలాలంలో ఓటింగ్ ప్రక్రియ చేపట్టారు. డిసెంబర్ 3వ తేదీన మంగళవారం ప్రకటించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రధానకార్యదర్శిగా క్రాంతి విజయం సాధించారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో ఓటు వేసిన ప్రతి ఒక్కరికి క్రాంతి ధన్యవాదాలు తెలిపారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత

### కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, జివిఆర్

కూకట్ పల్లి, డిసెంబర్ 5(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజక వర్గం కూకట్ పల్లి డివిజన్ దీనబంధు కాలనీ లో నివాసం వుండే బేగరి సరోజ(53) మరియు శివనగర్ లో నివాసం ఉండే తమ్మలి శ్రీనివాస్ (48) అనారోగ్యంతో హాస్పిటల్ లో చేరి చికిత్స అనంతరం కూకట్ పల్లి లోని సీనియర్ నేత గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయంలో సంప్రదించగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిదికి దరఖాస్తు చేయగా సీఎం సహాయనిధి ద్వారా బేగరి సరోజకు రూ.60 లు, తమ్మలి శ్రీనివాస్ కు రూ. 45 వేలు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయ్యాయి. ఈ మేరకు ఆ చెక్కులను శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా సరోజ భర్త బేగరి దశరథ్ మరియు శ్రీనివాస్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దత్తులూరి అశోక్, మాచర్ల విష్ణు, రఘు గౌడ్,శంకర్ రావు, పరుశురాం, అరుణ్, రాహుల్ గైక్వాడ్, తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జగదీశ్వర్ గౌడ్, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు వకు కృతజ్ఞతలు తెలిపారు.




## నూతన లోన్ సేల్స్ డిస్ట్రిబ్యూటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్ పల్లి, డిసెంబర్ 5(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం భాగ్యనగర్ కాలనీలోని సాయిబాబా టెంపుల్ దగ్గర ఆండ్రో మీద లోన్ డిస్ట్రిబ్యూటర్ అధినేత శ్రీ కృష్ణ యాదవ్ కొల్లి, సుతారీ క్రాంతి కుమార్, నాగరాజు గుంటపల్లి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నేరోట్కో వెస్ట్రన్ బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మి నారాయణ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ , పోలేబోయిన శ్రీనివాస్ ,శంకర్ రావు , పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడికి ఘనస్వాగతం

**బైక్ ర్యాలీ తీసిన యూత్ కాంగ్రెస్ శ్రేణులు.. గొట్టిముక్కుల రమాకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు**

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియామకమైన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు తనయుడు కే.ఆర్ దిలీప్ కుమార్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియామకమై హైదరాబాద్ నుండి వచ్చిన దిలీప్ కుమార్ కు మడికొండ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ శ్రేణులు పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యూత్ కాంగ్రెస్ నాయకులు మడికొండ నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కాజీపేటకు చేరుకోగా కాజీపేట చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టిముట్ల రమాకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టి ముక్కుల రమాకాంత్ రెడ్డి దిలీప్ కుమార్ కు బోకే ఇచ్చి శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా రమాకాంత్ రెడ్డి , దిలీప్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను యూత్ కాంగ్రెస్ ప్రతి ఇంటికి చేరుస్తుందన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం యూత్ కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. కాజీపేట చౌరస్తా మీదుగా సాగిన ర్యాలీ సుబేదారి గుండా వెళ్లి హనుమకొండ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసారు. అనంతరం వరంగల్ ఎంజీఎం వరకు సాగింది. ఈ సందర్భంగా ఎంజీఎం వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి దిలీప్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కటుకూరి రేవంత్, మాజీ కార్పొరేటర్ బస్కె శ్రీలేఖ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి, జనార్ధన్, బి. ప్రణయ్, అరుణ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి అక్రమ అరెస్టును ఖండించిన మైనారిటీ నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు మాజీ మంత్రి బిఆర్ఎస్ నేత తన్నీర్ హరీష్ రావు అక్రమంగా అరెస్టు చేయడాన్ని బిఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ నాయకులు మునీర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హౌస్ అరెస్టును వ్యతిరేకించడానికి వెళ్లిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా ప్రభుత్వం విఫలమైందని, ప్రశ్నించిన వారిని అరెస్ట్ చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యమాలు చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న బీఆర్ఎస్ నేతలకు అరెస్టులు ఏమి కొత్త కాదని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెపుతారన్నారు. అక్రమ అరెస్టులు మానుకొని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు.



## ఎడ్యుకేషన్ టూర్ సందర్బంగా శాసనసభ పనితీరును విద్యార్థులకు వివరించిన సభాపతి

కూకట్‌పల్లి, డిసెంబర్ 5(వాయిస్ టుడే): జవహర్ బాలమంచ్ సంస్థ ఆద్వర్యంలో ఎడ్యుకేషన్ టూర్ లో భాగంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభను 120 మంది విద్యార్థిని, విద్యార్థులు సందర్శించరు. ఈ సందర్భంగా శాసనసభ పనితీరును విద్యార్థులకు శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పీయుసీ చైర్మన్, షాద్ నగర్ శాసన సభ్యులు కే.శంకరయ్య, లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, రాష్ట్ర జవహర్ బాల్ మంచ్ స్టేట్ చైర్మన్ రిషికేశ్ రెడ్డి, రాష్ట్ర జవహర్ బాల్ మంచ్ స్టేట్ కోఆర్డినేటర్ సునీల్ యాదవ్, సాయికృష్ణలు పాల్గొన్నారు. అనంతరం స్పీకర్ ప్రసాద్ కుమార్ తో కలిసి గ్రూప్ ఫోటో దిగిన విద్యార్థులు.




## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే వారి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయి

### – యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉందని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే వారి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. గురువారం రోజు పగిడిపల్లి లోని పాత డిఆర్డిఓ కార్యాలయంలో ప్రజా పాలన విజయోత్సవాలలో నేడు జిల్లా సమైక్య సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందని,తద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రుణాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. జిల్లాలో 17 మండల సమైక్య ద్వారా జిల్లా సమైక్యను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు. బ్యాంకు ద్వారా రుణాలు తీసుకొని చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకొని ఆర్థికంగా మహిళలు స్థిరపడుతున్నారని అన్నారు. బలోపేతం చేయడానికి మహిళలకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల స్కూల్ యూనిఫామ్ లు కుట్టించే బాధ్యత మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను కూడా మహిళా సంఘాలకు ఇవ్వడం జరిగిందన్నారు.మహిళలకు గృహ జ్యోతి,గృహలక్ష్మి, ఉచిత బస్సు సౌకర్యం, వంటి పథకాలను తీసుకు రావడం జరిగింది అన్నారు. జిల్లాలో ఐదు మహిళా శక్తి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మహిళ సంఘాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. మహిళా శక్తి ద్వారా జిల్లాలో కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా సమైక్య అధ్యక్షురాలు రేణుక, డిపిఎంలు, ఏపీఎంలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కుళ్ళిన ఇడ్లీలు చద్ది వాసన

**అడిగితే ఎదురుదాడికి బెదిరింపు**

**స్పందన ఫుడ్ ప్లాజా దౌర్జన్యం**

**ఖమ్మం జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ తక్షణమే తనిఖీ చేయాలి**




ఖమ్మం జిల్లా డిసెంబర్ 5 వాయిస్ టుడే : ఖమ్మం జిల్లా కేంద్రంలోని వైరా రోడ్లో ఉన్న స్పందన ఫుడ్ ప్లాజ హొటల్లో టిఫిన్ చేయడానికి ఒక రైతు వెళ్ళాడు ఇడ్లీ ఆర్డర్ చేయగా సాంబార్ ఇడ్లీ ఇచ్చారు..నోట్లో పెట్టుకోగానే చద్ది వాసన రావడంతో చద్ది వాసన వస్తుంది దీనిని ఎలా తింటారు నా డబ్బులు నాకు ఇవ్వండి అని అడగగా మేము డబ్బులు ఇవ్వం మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి ఫుడ్ ఇన్స్పెక్టర్ వాళ్ళు కూడా మమ్మల్ని ఏమీ చేయలేరు అంటూ నిర్లక్ష్యంతో సమాధానం చెప్తూ ఎదురు దాడికి దిగడంతో సదరు రైతు తన ఆవేదనని మీడియా తో వెళ్ళబోసుకున్నాడు.. అధిక ధరలకు విక్రయించడమే కాక నిర్లక్ష్య ధోరణితో ఉన్న స్పందన ఫుడ్ ప్లాజా యాజమాన్యం పై తక్షణమే చర్యలు తీసుకొని శుభ్రతా ప్రమాణాలు పాటించకుండా అమ్ముతున్న ఈ హొటల్ నీ తక్షణమే ఖమ్మం జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారి సీజ్ చేయాలని కోరుతున్నారు.



## మల్లనపేట జాతరకి వచ్చే భక్తులకు ఎలాంటి భద్రతాపరమైన ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి

### భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

గొల్ల పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లనపేట గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లికార్జున స్వామి (మల్లన్న పేట జాతర) సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 6 తేదీ నుండి డిసెంబర్ 29వ తేదీ వరకు జరుగు జాతర సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో, క్యూలైన్లలో,వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ఎస్పీ వెంట డిఎస్పి రఘు చందర్,ఎస్.ఐ సతీష్ ఉన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

**వరంగల్ తూర్పు లో రూ. 1.35 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు..**

**ఎంజీఎం లో ఓపి రోగుల కోసం కంప్యూటర్ కౌంటర్లు, ఫార్మసీ కౌంటర్లను మేయర్ కలెక్టర్ కమిషనర్ లతో కలసి ప్రారంభం.**



వరంగల్( వాయిస్ టుడే ) డిసెంబర్ 05: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు రాష్ట్ర అటవీ దేవదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం నాడు వరంగల్ యం జి యం ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను, జిడబ్ల్యుఎంసీ పరిధిలోని వరంగల్ తూర్పు లో రూ. 1.35 కోట్లతో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు, ఎంజీఎం లో ఓపి రోగుల కోసం ఏర్పాటుచేసిన నూతన కంప్యూటర్ కౌంటర్లు, ఫార్మసీ కౌంటర్లను మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ లతో కలిసి ఆమె ప్రారంభించారు.

ఈ సందర్భంగా స్వచ్ఛతనం పచ్చదనంలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో మేయర్ కలెక్టర్ల కమిషనర్, డి ఎఫ్ ఓ లతో కలిసి మంత్రి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు వ్యవసాయ, వ్యాపార, విద్య రుణాలు ఇచ్చి ఆర్థికంగా చేయూత అందిస్తున్నామన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల అటెండెంట్ లకు క్యాంటీన్లో నాణ్యమైన ఆహారాన్ని సరసమైన ధరలకు ఆమె అందించాలని సూచించారు. మహిళ సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు.

జిల్లావ్యాప్తంగా ఇందిరా మహిళ శక్తి పథక కార్యకలాపాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన చెన్నారావుపేట మండల మహిళ సమాఖ్యకు, పట్టణంలో ఖిలా వరంగల్ తెలుగుతల్లి టి ఎల్ ఎఫ్ లకు మంత్రి కొండ సురేఖ, మేయర్, కలెక్టర్, కమిషనర్ లతో కలసి వారికీ ట్రోఫీ బహుకరించి సన్మానించారు. వరంగల్ తూర్పు జిడబ్ల్యుఎంసీ పరిధిలోని 42వ డివిజన్లో స్మార్ట్ సిటీ పథకం క్రింద 28 లక్షల 78 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన రంగశాయిపేట ఆర్టీవో జంక్షన్ ను, 27 వ డివిజన్ లో 46 లక్షల 48 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన వెంకట్రామ జంక్షన్ ఆమె ప్రారంభించారు. అదేవిధంగా బల్దియా సాధారణ నిధులతో 19 వ డివిజన్ లో 30 లక్షల రూపాయల వ్యయంతో వివేకనంద కాలనీలో నిర్మించే సీసీ రోడ్లు, మురుగు కాలువలను, 18 వ డివిజన్ లో ప్రతాప్ నగర్ ప్రాంతంలో సీసీ రోడ్లు మురుగు కాలువలు, అబ్బనీకుంట కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణకు గుండెకాయలా ఉన్న ఎంజి ఎం ఆసుపత్రి కి ఉమ్మడి వరంగల్, కరీంనగర్, నిజాంబాద్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల నుండి వివిధ ఆరోగ్య సమస్యల చికిత్స కొరకు ప్రజలు వస్తుంటారని అన్నారు. ఇటీవల రాష్ట్ర ఇన్చార్జి మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఎంజీఎం ను సందర్శించి రోగులకు మెరుగైన సేవలు అందించుటకు మరింత బలోపేతానికి పలు సూచనలు చేశారని ఆమె తెలిపారు.

ఎంజీఎం లో ఓపి రోగుల సౌకర్యార్థం నవీకరించిన కంప్యూటర్ కౌంటర్లు, ఫార్మసీ కౌంటర్లను ప్రారంభించుకోవడం వల్ల రోగులకు మరింత మెరుగైన సేవలు అందుతాయని మంత్రి తెలిపారు. ఓపి కౌంటర్ వద్దే రోగి కు సంబంధించిన చికిత్స కొరకు ఏ డాక్టర్ వద్దకు, ఏ గదికి వెళ్లాలో ఎలాంటి గందరగోళం లేకుండా స్పష్టంగా తెలియజేసే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో ప్రతిరోజు ఓపి విభాగంలో సుమారు 3000 మంది వైద్య సేవలు పొందుతారని, రోగుల సౌకర్యార్థం నాలుగు కౌంటర్ల నుండి 10 కు పెంచామన్నారు. రోగులు గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం ఉండదని అన్నారు. రిపీట్ ఓపి కోసం ఓపి షెడ్ లో ప్రత్యేక గదిని అందుబాటులోకి తేవడంతో పాటు రోగుల సహాయకులు సేద తీర్చేలా ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను దశలవారీగా మరింత అభివృద్ధి చేసి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందింస్తామని ఆమె అన్నారు. ముఖ్యంగా డయాలసిస్, హృద్యోగ, పీడియాట్రిక్ విభాగాలను ప్రభుత్వ, సి ఎస్ ఆర్, తదితర నిధుల ద్వారా మరింత బలోపేతం చేసి ఎలాంటి పేషేంట్స్ కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు గుండు చందన పూర్ణచందర్, కావేటి కవిత, చింతాకుల అనిల్ కుమార్, వస్కుల బాబు, ఓని స్వర్ణలత భాస్కర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, ఎంజీఎం పర్యవేక్షకులు శశి కుమార్, ఆర్ ఎంఓలు మురళి శ్రీనివాస్, డిఆర్డిఓ కౌసల్యాదేవి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని విమర్శించే అంత అర్హత నీకు లేదు జువ్వాడి కృష్ణరావు .. ఖబర్దార్.



జగిత్యాల జిల్లా: మెట్ పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. నిన్నటి రోజున ఎమ్మెల్యే సంజయ్ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడిన విషయంలో తప్పేముందని ప్రజల్లో ఉన్న నిజాన్ని నిక్కచ్చిగా ఎమ్మెల్యే వివరించారని తెలిపారు.. సీఎంని విమర్శిస్తే ఊరుకునేది లేదని బెదిరింపు రాజకీయాలు చేస్తున్న జువ్వాడి కృష్ణారావు ప్రజల్లో మీ స్థాయి ఎంత ఇప్పటివరకు మీ మొత్తం రాజకీయాల్లో కనీసం వార్డ్ మెంబర్ గా కూడా ఎన్నిక కాలేరని ఎమ్మెల్యే సంజయ్ ని విమర్శించే స్థాయి మీది కాదని కనీసం ఎమ్మెల్యే సంజయ్ పేరు కూడా తీసే స్థాయి మీది కాదని.. ప్రజాపాలనంటే ప్రశ్నిస్తే బెదిరింపుల మన రాష్ట్రంలో సీఎం బెదిరింపులు ఇక్కడ కోరుట్ల నియోజకవర్గంలో మీ బెదిరింపుల మీకు నియోజకవర్గం మీద చిత్తశుద్ధి ఉంటే గత ప్రభుత్వంలో మంజూరై పెండింగ్ లో ఉన్న మెట్ పల్లి ప్రభుత్వాసుపత్రి, పాఠశాలలు మరియు రోడ్లను పూర్తి చేసి మీకున్న చిత్తశుద్ధిని చాటుకోవలని..గడిచిన సంవత్సర కాలంలో మీరు ఎలక్షన్స్‌లో ఇచ్చిన హామీలలో రైతు భరోసా, రుణమాఫీ, కళ్యాణ లక్ష్మికి తులం బంగారం, మహాలక్ష్మి పథకం, ఆసరా పెన్షన్లు ఇవే కాకుండా మీరు ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా ప్రశ్నిస్తూనే ఉంటామని మీ పిట్ట బెదిరింపులకు భయపడేది లేదని మీలా మేము పదవుల కోసం పాకులాడే వాళ్ళం కాదని ప్రజల సంక్షేమం కోసం కష్టపడి నాయకులమని..గడిచిన 10 సంవత్సరాల కాలంలో సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్ ల పంపిణిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ పాలనలో మొదటి స్థానంలో నిలిచిందని ఆ ఘనత మా బీఆర్ఎస్ నాయకులకే దక్కుతుందని నువ్వా మా నాయకులను విమర్శించేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బంగారు కాళ్ళ కిషోర్, అంగడి పురుషోత్తం,టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు నాని,మెండే రమేష్ ,పీసు తిరుపతి రెడ్డి , ఓజ్జల శ్రీనివాస్ బీఆర్ఎస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## మున్నూరు కాపు సంగం ఆధ్వర్యంలో కూల గోవర్ధన్ కు ఘన సన్మానం

జగిత్యాల జిల్లా మెట్టుపల్లి పట్టణంలోని మైత్రి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు పీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ని నూతనంగా పదవి బాధ్యత చేపట్టిన వ్యవసాయ మార్కెటు కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ని మున్నూరు కాపు జిల్లా కార్యదర్శి ఉజాగిరి శ్రీనివాస్ ని ఏఎంసి డైరెక్టర్ సంగు గంగాధర్ ను ఘనంగా మైత్రి మున్నూరు కాపు సంఘ సభ్యులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఒడ్యాటి శ్రీహరి ,మోరపు జలంధర్ తుంగూరు మహేందర్, మొండే శ్రీధర్, కుంట భూమేశ్వర్, పంచర్ సత్యనారాయణ ,తదితరులు పాల్గొన్నారు.

## 36వ సారి అయ్యప్ప స్వామి దీక్ష స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో గురు స్వామి శ్రీ చక్రవర్తుల పురుషోత్తమాచార్యుల చేతుల మీదుగా 36వసారి అయ్యప్ప మాల స్వీకరించిన జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ రావు మాట్లాడుతూ...... అయ్యప్ప స్వామి మాల వేసుకున్న స్వాములకు ఎల్లవేళలా స్వామివారి కృపా కటాక్షాలు ఉంటాయని అన్నారు.

# పోటా పోటీగా సాగిన రెండోరోజు ఎన్నికలు

**రైల్వే సంఘ్ వర్సెస్ మజ్దూర్ యూనియన్**

**నేటితో ముగియనున్న ఎన్నికలు**

**ఉత్కంఠగా మారిన ఎన్నికలు**

వాయిస్ టుడే, కాజీపేట: రైల్వే లో జరుగుతున్న వన్ ఇండస్ట్రీ వన్ యూనియన్ ఎన్నికలు రెండోరోజు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 8 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 5.30వరకు సాగింది. ఈ సందర్భంగా రెండోరోజు కూడా పోలింగ్ ఉత్కంఠంగా మారింది. "ఓట్లు మాకు పడుతున్నాయి అంటే మాకు పడుతున్నాయి.. వార్ వన్ సైడ్" అంటు రైల్వే సంఘ్ మరియు మజ్దూర్ యూనియన్ నాయకులు ఎవరికి వారే తమ గెలుపును అంచనా వేసుకొంటున్నారు. కాజీపేటలో రైల్వే అభివృద్ధిపరంగా మా ద్వారానే అయ్యిందని యూనియన్ల నాయకులు తమకు తామే డబ్బా కొట్టుకుంటున్నారు.



యూనియన్ల నాయకులు వారు వేసుకున్న టెంట్ ల కిందే సమయం గడిచేవరకు అక్కడే ఉంటూ ఓటు వేయడానికి వచ్చిన వారికి తమకే ఓటు వేయాలని కోరుతున్నారు.

రెండు రోజులుగా జరుగుతున్న రైల్వే ఎన్నికలు నేటి సాయంత్రంతో ముగియనున్నాయి. బుధవారం, గురువారం జరిగిన ఎన్నికలు చివరి రోజైన నేటితో పోల్చితే భిన్నంగా మారనున్నాయి. ఈ రెండు రోజులు ఓటు వేయని ఓటర్ల ఓట్లు విలువగా మారనున్నాయి. ఓటువేయని ఓటర్ల ఇంటికి నాయకులు వెళ్లి తమకే ఓటు వేయాలని.. మీకు గతంలో ఎన్నో పనులుచేశాం.. మళ్లీ మీకు అందుబాటులో ఉంటామని వాగ్దానాలు చేస్తూ ఓటు వేయాలని ప్రాధేయపడుతున్నారు. కేంద్ర కమిటీల నుండి వస్తున్న సూచనలతో ఇక్కడి నాయకులు ఓటర్లను ప్రసన్నం చేసుకుంటూ వారికి ఏమికావాలో అందిస్తూ తమవైపు తిప్పుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ రోజు ఎన్నికలు చివరరోజు కావడంతో నాయకులలో టెన్షన్ మొదలైంది. ఇంకా ఓటువేయని వారిని ఓటువేయమని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ఎన్నిక రైల్వే సంఘ్ మరియు మజ్దూర్ యూనియన్ల మద్యే తీవ్రపోటీ గా కనిపిస్తుంది. ఈ విధంగా రైల్వే ఎన్నికలు ఉత్కంఠంగా మారాయి.

# నియోజకవర్గ అభివృద్దే నా ఎజెండా

**ఈ నెల 8వ తేదిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం**

**త్వరలో నియోజకవర్గానికి సీఎం రేవంత్ రెడ్డి.. అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**

**పసలేని ప్రతిపక్షాల విమర్శలు తిప్పికొట్టాలి**

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



వాయిస్ టుడే, ఉమ్మడి వరంగల్: స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్దే తన ఎజెండా అని మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. ఘనపూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 8వ తేదిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ లో మధ్యాహ్నం 2:30 గం. లకు నిర్వహించబోతున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం సాధించిన విజయాలను గ్రామ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రతిపక్షాల పసలేని విమర్శలను, అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు.

అనంతరం ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ, గ్రంథాలయ కమిటీ, ఆలయ కమిటీ చైర్మన్ లను, యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన అధ్యక్షులను, కార్యదర్శులను సన్మానించబోతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి 10 నుండి 25 మంది ముఖ్య నాయకులు తప్పనిసరిగా హాజరై ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి మంజూరైనన్ని నిధులు రాష్ట్రంలో ఏ నియోజకవర్గనికి మంజూరు కాలేదని స్పష్టం చేశారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకోబోతున్నామని, అనంతరం భారీ బహిరంగ సభను నిర్వహించుకోబోతున్నమని తెలిపారు. అనంతరం యువజన కాంగ్రెస్‌లో ఎన్నికల్లో ఘన విజయం సాధించిన జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షులు మండల వైస్ ప్రెసిడెంట్లు, మండల ప్రధాన కార్యదర్శులు మరియు కార్యదర్శులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘనంగా సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికల్లో విజయం సాధించిన యువ నాయకత్వం కాంగ్రెస్ పార్టీబలో పేతనికి మరింత కృషి చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో గణిత ప్రతిభ టెస్ట్

వాయిస్ టూడే, హనుమకొండ జిల్లా: శ్రీనివాస రామానుజం జన్మదిన సందర్భంగా తెలంగాణ మ్యాథ్స్ ఫోరం కాజీపేట మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం గణిత ప్రతిభ టెస్టు మండల కేంద్రంలోని మడికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం నుండి 30 మంది విద్యార్థులు, తెలుగు మీడియం నుండి పదిమంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి పిజిహెచ్‌ఎం, మండల విద్యాశాఖాధికారి బి.మనోజ్ కుమార్, మరియు టిఎంఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్యాంసుందరాచార్యులు పాల్గొన్నారు. వీరిచే గణిత ఉపాధ్యాయులకు పాఠశాలలకు సంబంధించిన లర్నింగ్ ఔట్ కమ్సున్ ప్రారంభోత్సవం చేసి కాజీపేట మండలంలోని వివిధ పాఠశాలలకు పంపించారు. ఈ కార్యక్రమములో టీఎంఎఫ్ కాజీపేట మండల అధ్యక్షులు ఏ.వెంకటేశ్వర్లు, కార్యదర్శి బి.సతీష్ పాల్, వివిధ పాఠశాలల నుండి వచ్చిన గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తర్వాత ముఖ్య అతిథులచే విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఇంగ్లీష్ మీడియం నుండి అర్చన (ఫాతిమా గర్ల్స్ హై స్కూల్) మొదటి స్థానం, శివ ప్రియ రెండో స్థానం (ఫాతిమా గర్ల్స్ హై స్కూల్), త్రివేణి (జెడ్పిహెచ్ఎస్ తరాలపల్లి) మూడో స్థానం, తెలుగు మీడియం నుండి సాన్వి, శ్రావణి, రాణి మొదటి రెండవ తృతీయ బహుమతులు (జెడ్పిహెచ్ఎస్ రాంపూర్) మరియు రెసిడెన్షియల్ పాఠశాల నుండి శివకుమార్ (టిజిఎస్డబ్ల్యూఆర్ఎస్ బాయ్స్) మడికొండ మొదటి బహుమతి, అంజలి (టీఎస్డబ్ల్యూఆర్ఎస్ గర్ల్స్ మడికొండ) రెండవ బహుమతి, అన్వేష్ (టీఎస్డబ్ల్యూ ఆర్ఎస్ బాయ్స్) మడికొండ తృతీయ బహుమతికి ఎంపికయ్యారు. విజేతలకు బహుమతి ప్రధానం చేస్తూ వక్తలు వారి యొక్క ప్రతిభను అభినందించారు.

## రద్దీ రూట్లలో బస్సులసంఖ్య పెంచాలి




తొర్రూరు, డిసెంబర్ 5 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన రద్దీ రూట్స్ లో ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం తొర్రూరు ఆర్టీసీ బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణాలకు అనుమతినిచ్చి మరోవైపు 3000 బస్సులను రద్దు చేయడం సరికాదని అన్నారు. రద్దీరుట్లలో ప్రయాణికులు అనేక కష్టాలు పడుతున్నారని వారి బాధలను ప్రభుత్వం పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన కొత్త బస్సులను ఆ రూట్లలో వేయాలని రవి డిమాండ్ చేశారు. తొర్రూరు డిపోకు ఇంకా 25 బస్సులు అదనంగా వెంటనే తెప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ ధర్నా నిర్వహిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 9న బస్సు భవన్ ముందు ధర్నా పెద్ద ఎత్తున చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేయాలని ఆయన కోరారు.గ్రామీణ ప్రాంతాల నుండి చదువుల కోసం విద్యార్థులకు వివిధ పనుల కోసం వస్తున్న ప్రజలకు బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని సౌకర్యార్థం అదనపు బస్సులు పెంచకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం ఆర్టీసీ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, జక్కుల యాకయ్య ,చింతా నవీన్ టియుసిఐ నాయకులు మురళి ,మల్లేశం, ప్రయాణికులు వీరేష్, రాము ,రవీందర్, లక్ష్మి ,వీరమ్మ, యాదమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

కరీంనగర్ డిసెంబర్ 05(వాయిస్ టుడే)బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యామ్ కుర్మ జన్మదినాన్ని బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ ,జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ వారు మాట్లాడుతూ శ్యామ్ కనకాల బీసీ యువకుల సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తున్నాడని అన్నారు. బీసీ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఎన్నో ఉద్యమాలు చేస్తున్నారాణి తెలిపారు. వారు ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కరీంనగర్ బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాల తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారొజు రాకేష్ చారి, నాయకులు మంద వెంకన్న , బోయినీ ప్రశాంత్ , పోకల విజయ్ తదితరులు పాల్గొన్నారు.




## మహిళా పోలీస్ స్టేషన్‌ని సందర్శించిన ప్రొబేషనరీ ఐపీఎస్ శ్రీమతి యాదవ్ వసుంధర ఫౌరెబి

కరీంనగర్ డిసెంబర్ 05(వాయిస్ టుడే)పోలీస్ శాఖలోని పలు విభాగాల్లో ఆరు నెలల పాటు శిక్షణ పొందేందుకు కరీంనగర్ కమీషనరేట్ కు ప్రొబేషనరీ ఐపీఎస్ శ్రీమతి యాదవ్ వసుంధర ఫౌరెబిను కేటాయించారు. శిక్షణలో భాగంగా గురువారం నాడు ప్రొబేషనరీ ఐపీఎస్ శ్రీమతి యాదవ్ వసుంధర ఫౌరెబి మహిళా పోలీస్ స్టేషన్ ను షీ టీం కార్యాలయాన్ని సందర్శించారు. స్టేషన్ లోని పలు విభాగాల పని తీరును తెలుసుకున్నారు. కేసుల నమోదు, కౌన్సిలింగ్, పలు రికార్డులను పరిశీలించారు. షీ టీం ల విధులు, వాటి పని తీరు, మహిళల భద్రత , ఆడవారిని వేదించే ఆకతాయిలను పట్టుకోవడం , హాట్ స్పాట్ ల గుర్తింపు, మహిళల విద్యార్థినుల భద్రతకు షీ టీం లు నిర్వహించే అవగాహనా కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. గురువారం నాడు స్థానిక




సెయింట్ జాన్ పాఠశాలలో "షీ టీం" ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్నారు. కరీంనగర్ లోని స్థానికంగా గల షీ టీం ల హాట్ స్పాట్ లను క్షేత్ర స్థాయిలో తిరిగి పరిశీలించారు. ఈ కార్యక్రమం లో మహిళా పోలీసు స్టేషన్ షీ టీం ఇన్స్పెక్టర్ శ్రీలతతో పాటు ఏఎస్సై విజయమణి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

**విద్యా కమిషన్ మెంబర్ ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు**




కరీంనగర్ డిసెంబర్ 05(వాయిస్ టుడే)ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ హాస్టల్లోని విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని విద్య కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లాలోని పలు పాఠశాలలు, హాస్టళ్లను ఆయన సందర్శించారు. పిల్లలకు అందిస్తున్న అల్పాహారం, మధ్యాహ్న భోజనం, స్నాక్స్ ని పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలన్నారు. శుభ్రమైన మంచినీటిని అందుబాటులో ఉంచాలన్నారు. 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలని తెలిపారు. వంట పాత్రలను, వంట చేసే ప్రదేశాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పేర్కొన్నారు. బయట నుంచి వచ్చే ఆహారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ హాస్టల్ లోకి అనుమతించరాదని తెలిపారు. హాస్టల్లో వేడి నీరు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ అవసరమైన మేరకే ఆహార సరుకులకు ఇండెంట్ సమర్పించాలని విద్యాధికారులను ఆదేశించారు. శీతాకాలం నడుస్తున్నందున ఎక్కడైనా గీజర్లు పాడైతే వెంటనే మరమ్మతులు చేయించాలని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని అన్నారు. హాస్టళ్లకు నాణ్యమైన సరుకులను ఎంపిక చేసామని, సరఫరాదారు నాసిరకం సరుకులు సప్లై చేస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# పాలకుడిలా కాకుండా సేవకుడిలా అభివృద్ధి చేస్తున్నా

**వసతులు కల్పించని నాయకులు ఇప్పుడు మాట్లాడటం సిగ్గుచేటు**

**సామజిక మధ్యమాల్లో ప్రశ్నించడం వలన జరిగేది లేదు**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని సమయానూసారంగా ప్రతి కాలనీ అభివృద్ధి చేస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 62వ డివిజన్ కాజిపేట రహమాత్ నగర్ లో 40లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ పనులకు ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. పదేళ్లలో కాజిపేట ప్రజలకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీ నాయకులు చేసింది ఏమి లేదని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కనపడుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాజిపేట్ బస్ స్టాండ్ నిర్మాణానికి, డివిజన్ ఏర్పాటు, కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేశామని మండిపడ్డారు. మీరు ఇస్తానని చెప్పిన దళితులకు మూడేకురాల భూమి ఇవ్వలేదు.. కేజీ టు పీజీ ఉచిత విద్య అందించలేదు.. ఫీజు రియింబర్మెంట్స్ చేయలేదు.. ఆరోగ్యశ్రీ కి నిధులు మంజూరు చేయకుండా ప్రభుత్వ యూనివర్సిటీలకు మొండిచేయి చూపించి ప్రైవేట్ యూనివర్సిటీ లకు ఆజ్యం పోశారని మండిపడ్డారు. పదేళ్లలో అభివృద్ధి చేయకుండా రాజకీయ పబ్బం గడిపి ఇప్పుడు అభివృద్ధి పట్ల మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలలో ప్రతి ఒక్కటి అమలు చేస్తూ అప్పుల ఉబీలో ఉన్న రాష్ట్రాన్ని మెరుగు పడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలియజచశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్, సయ్యద్ విజయ శ్రీ రజాలీ, మాజీ కార్పొరేటర్ కుమారస్వామి, సుంచు అశోక్, అధికార ప్రదినిది %వీస% అంకుస్ నాయకులు ఎం.వి రాజు, సిరిల్ లారెన్స్, కుమ్మరి నీలమ్మ, ఎండి రఫీ, మాచర్ల జయాకర్, రంగు సుదీర్, శివరాం, శివరామ్, బైరబోయిన రమేష్, అశోక్, కూకట్ల హరమేష్, ఓజ్జా కరుణాకర్, పాక భాస్కర్, శ్రీనివాస్ యాదవ్, రజియా, సులోచన, పార్టీ కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వి. ఎన్. స్ఫూర్తితో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



సూర్యాపేట: నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, పీడిత తాడిత పేద ప్రజల హక్కుల కోసం తన జీవితాంతం పోరాటం చేసిన మల్లు వెంకట నరసింహారెడ్డి (వి ఎన్) స్ఫూర్తితో నేడు పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో వియన్ 20 వవర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీని నిర్మించడంలో వి. ఎన్. పాత్ర మరువలేనిది అన్నారు. ఎన్ని ఆటంకాలు వచ్చిన కడదాకా కమ్యూనిస్టు పార్టీలో కొనసాగిన మహా నాయకుడు విఎన్ అన్నారు. అనేకమంది శిష్యులను తయారుచేసి వారిని నాయకత్వం లోకి తీసుకువచ్చిన గొప్ప నాయకుడు విఎన్ అన్నారు. కమ్యూనిస్టు పార్టీలో చీలికలు వచ్చినప్పుడు మొక్కవోని ధైర్యంతో పార్టీని కంటికి రెప్పలా కాపాడిన మహా నాయకుడు విఎన్ అన్నారు. నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం వి ఎన్ చేసిన పోరాటం మరువలేనిది అన్నారు. నలగొండ జిల్లాలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కట్టాలని అనేక ఉద్యమాలు పోరాటాలు చేసిన ఫలితంగా సాగర్ డ్యాం నిర్మించడం జరిగిందన్నారు. బీబీనగర్ నుండి నడికుడి వరకు రైలు మార్గం నడపాలని జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలని ఏడు దశాబ్దాల పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాలో అనేక ఉద్యమాలు నిర్వహించిన నాయకుడు వి ఎన్ అన్నారు. ఎలాంటి ఆడంబరాలకు పోకుండా నిడా రంబర జీవితాన్ని గడిపిన గొప్ప నాయకుడు విఎన్ అన్నారు. పదవుల కోసం ఏనాడు పాపులాడకుండా కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సిపిఎం పార్టీ బలమైన పార్టీగా తీర్చిదిద్దడంలో విఎన్ విశేష కృషి చేశారని అన్నారు. నేటికీ నల్గొండ జిల్లాలో కమ్యూనిస్టు నాయకులుగా ఉన్న వారంతా విఎన్ శిష్యులేనని అన్నారు. రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలకు రాష్ట్ర అధ్యక్షులుగా, పనిచేశారని రాష్ట్రంలో రైతాంగం, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం వేలాది మంది ప్రజలను కదిలించి అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన గొప్ప పోరాట యోధుడు విఎన్ అన్నారు. సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యునిగా చాలాకాలం పని చేశారని ఆయన ఆశయాన్ని నేటి యువత ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, దండ వెంకట్ రెడ్డి, ఎల్గూరి గోవింద్, మేకన బోయిన శేఖర్ ,ధనియాకుల శ్రీకాంత్, జిల్లపల్లి నరసింహారావు, మద్దెల జ్యోతి, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ 2 టౌన్ కార్యదర్శి పిండిగా నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఏడాది వైఫల్యాలపై బిజెపి ఛార్జ్ షీట్ ఆవిష్కరణ

తొర్రూరు, డిసెంబర్ 5 వాయిస్ టుడే : పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సకుటుంబ సపరివార కులతత్వ పాలనలో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ,ఈ ఏడాది కాలంలో వారు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదని బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ఆరోపించారు. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో పై గురువారం బిజెపి విడుదల చేసిన ఛార్జ్ షీట్ కార్యక్రమంలో ముఖ్యఅతిధి గా పాల్గొన్నారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అసెంబ్లీ లో మాట్లాడిన ప్రతి అంశం వారి వ్యక్తిగత లాభపేక్ష తప్పితే అభివృద్ధి పట్ల నిబద్దత శూన్యం అన్నారు. ఇచ్చిన హామీలు చెన్నూర్ రిజర్వాయర్ నిర్మాణం, నూతన రేషన్ కార్డుల పెన్షన్ ల మంజూరి ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం తాగునీరు సదుపాయం కల్పన వంటి భూటకపు హామీలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి అయిన పాలకుర్తి తొర్రూరు కేంద్రాలలో100 పడకల పెంపుదల వంటి అంశాల్లో మోసం, నియోజకవర్గంలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు సబ్ ట్రెజరర్ కార్యాలయము అలాగే నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు, గ్రామీణాభివృద్ధికి ప్రతి గ్రామపంచాయితీ ఏటా 25 లక్షల కేటాయింపు, మినీ టెక్స్ టైల్స్ పార్క్ ఏర్పాటు వంటి అంశాలతో అధికారం లోకి వచ్చి నేటివరకు ఎలాంటి చర్యలు చేపట్టక పోవడం శోచనీయమన్నారు.ఎర్రబెల్లి దయాకర్ రావు నియంతృత్వ పాలనపై విసుగు చెందిన పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి అవకాశం కల్పించారు అని,కేవలం ఏడాదికే ప్రజల విశ్వాసం కోల్పోవడం వారి నమ్మకాన్ని విశ్వాసాన్ని వమ్ము చేయడం దురదృష్టకరమని ఆయన అన్నారు.పాలకుర్తి ప్రజల పక్షాన నిలబడి బీజేపీ పోరు కొనసాగిస్తుందని, హామీల అమలు పై ప్రజలను భాగస్వాములను చేసి ఉద్యమాన్ని నిర్మిస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా, మండల నాయకులు గట్టు రాంబాబు, పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య, గడల శేఖర్, కాగు నవీన్,నూకల నవీన్,కొండ యాకన్న, నర్కుటి ఛలపతి రాజ్, పప్పు శెట్టి సంతోష్, కుమ్మరికుంట్ల శివ, నడిగడ్డ సందీప్, శివ గణేష్,తాటి జగదీష్, బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజనానికి సహకరించాలి

తొర్రూరు, డిసెంబర్ 5 వాయిస్ టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన సౌకర్య కల్పనకు స్థానికులు సహకారం అందించాలని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి కోరారు. తొర్రూరు మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అనుమాండ్ల తిరుపతిరెడ్డిని గురువారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. దాతల సహకారంతో గత కొంతకాలంగా కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం కొనసాగుతుందని, ఈ ఏడాది స్థానిక ఎమ్మెల్యే సహకరించి మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డిని అధ్యాపకులు కోరారు. అధ్యాపకుల విజ్ఞప్తికి చైర్మన్ సమ్మతి తెలిపారు.

ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల నుంచి తొర్రూరు పట్టణానికి వచ్చే పేద విద్యార్థులు తెల్లవారుజామున అల్పాహారం, భోజనం చేయకుండా కళాశాలకు హాజరు అవుతారని తెలిపారు. ఖాళీ కడుపుతో తరగతులు వినడం విద్యార్థులకు ఇబ్బందిగా ఉంటుందని, పేద విద్యార్థుల సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఏడాది దాతల సహకారంతో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది స్థానిక ఎమ్మెల్యే, మండల ముఖ్య నాయకులు ఉదారంగా స్పందిస్తే పేద విద్యార్థుల అన్నార్తి తీరుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ, అధ్యాపకులు ఉప్పలయ్య, మల్లయ్య, రామ్ బ్రహ్మాచారి, శివరామకృష్ణ, అనిత, రాజేష్, రాజు, హనుమాన్ నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.




## మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

### ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి

సూర్యాపేట:దేశంలో ఆందోళన కలిగించే స్థాయిలో మహిళలపై దాడులు , హత్యలు, హత్యాచారాలుజరుగుతున్నాయని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి అన్నారు. గురువారం 1 వార్డు కుడ కుడ హై స్కూల్ లో అంతర్జాతీయ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేసిన సెమినార్ కు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా మహిళలపై దాడులు పెరిగాయి అన్నారు. వయసుతో సంబంధం లేకుండా లైంగిక దాడులు, హత్యలు, అత్యాచారాలు వేధింపులు ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల పని ప్రదేశాలలో ఫిర్యాదుల బాక్సులు పెట్టాలని సుప్రీంకోర్టు చెప్పిన నేటికీ ఆచరణలో అమలు కావడం లేదన్నారు. ఉపాధ్యాయురాలు కవిత, ఐద్వా జిల్లా కోశాధికారి మేకన బోయిన సైదమ్మ, ఐద్వా జిల్లా నాయకురాలు పిండిగా నాగమణి, ఆవు దొడ్డి భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



## వియన్ వర్ధంతి

కోదాడ /నడిగూడెం: డిసెంబర్ 5(వాయిస్ టుడే ప్రతినిధి ) : నడిగూడెం పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ మల్లు వెంకటనరసింహారెడ్డి 20 వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఎస్కే సైదా, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, శాఖ కార్యదర్శి ముసుకు వీరస్వామి, రెంటాల శ్రీను, కోటయ్య, నరసయ్య,పెంట, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ శకావత్‌ని కలిసి వినతి పత్రం అందజేసిన కుందూరు రఘువీర్ రెడ్డి



నల్గొండ: నాగార్జునసాగర్ పర్యాటక కేంద్రానికి 100 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయాలని కోరుతూ కేంద్ర సాంస్కృతిక మరియు పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ శకావత్‌కి ఢిల్లీలో కలిసి వినతి పత్రం అందజేసిన నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి. సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి త్వరలోనే నిధుల విడుదల చేస్తామని ఎంపీ రఘువీర్‌కి హామీ ఇచ్చిన కేంద్రమంత్రి. నల్గొండ జిల్లాలోని పర్యాటక కేంద్రాలైన పానగల్, రాచకొండ, దేవరకొండ ఖిల్లాలకు కూడా టూరిజం డెవలప్మెంట్ కింద ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కోరిన నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి.

## ప్రజా పాలన- విజయోత్సవాలు మహాలక్ష్మి పథకం సంబరాలు

### పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 5: కామారెడ్డి పట్టణంలోని ఆర్టీసీ వారు నిర్వహించిన మహాలక్ష్మి పథకం ప్రజా పాలన విజయోత్సవాలు, పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా,మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి పథకాలు, దాంట్లో ముఖ్యమైన పథకం మహాలక్ష్మి పథకం అని అన్నారు అలాగే, మహాలక్ష్మి పథకం తో రోజుకు 45.49 లక్షల నుంచి 58.13 లక్షలకు 27.80 శాతం పెరిగిన ప్రయాణికుల సంఖ్య మహిళ, అలాగే మేడారం జాతర 2024 లో వేల మందికి అమ్మవారి ప్రసాదం పార్సెల్ అందజేత చేయడం జరిగిందని ఆమె తెలియజేశారు, హైదరాబాద్ నుండి శ్రీశైలం వరకు ఏసి బస్సులు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, సుల్తానా సలీం,లడ్డు మొయినుద్దీన్, డిపో మేనేజర్ ఇందిరా, డిప్యూటీ. ఆర్.ఎం,శంకర్,సమీర్ లింగం,కండక్టర్ మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ మల్లు మహేష్



కామరెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 5: కామారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఎలక్షన్లో బిబిపేట మండల యూత్ ప్రెసిడెంట్ గా మల్లు మహేష్ రెండవసారి విజయం సాధించారు. గత సెప్టెంబర్ నెలలో జరిగిన యూత్ కాంగ్రెస్ ఎలక్షన్లో కామారెడ్డి నియోజకవర్గ బిబిపేట్ మండల్ యూత్ ప్రెసిడెంట్ గా మల్లు గారి మహేష్ విజయం సాధించడం జరిగింది. ఈ విషయం బుధవారం తెలియపరిచారు. ఈ అవకాశం ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ మరియు కామారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇలియాస్ కి నాకు సహకరించిన బిబిపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## మాజీ జడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి



వాయిస్ టుడే ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 05: ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రభుత్వాన్ని కూలగొట్టి ప్రజల పక్షాన నిలబడుతామని మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు, గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. మాట్లాడారు. ఎల్లారెడ్డిపేట మాజీ జెడ్పిటిసి కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ప్రతిపక్షం పోరాడుతుంటే అక్రమ కేసులను పెడుతూ కక్షపూరితమైన చర్యలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. తమ నాయకుడు బుల్లి రామ్మోహన్ 2009లో క్రషర్ మిషన్ ఏర్పాటు చేసి తన బిజినెస్ చేసుకుంటే 2024లో అక్రమ అరెస్టుగా అరెస్టు చూపారని ఆరోపించారు. వందల గ్యారెంటీలు ఇచ్చి ఏ ఒక్క గ్యారెంటీ 100 శాతం పూర్తి చేయలేదని, ప్రజల పక్షాన పోరాడుతుంటే కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు.డిసెంబర్ 9 న జరిగే అసెంబ్లీ సమావేశాలలో ప్రతి అంశాన్ని లేవనెత్తి ఎండగడతామని, ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు వెంబడబడతామని తేల్చి చెప్పారు. అనంతరం జడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ అబద్దాల ప్రచారం తోటి అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చిందని, ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చకుండా అక్రమంగా తమ పార్టీ ఎమ్మెల్యేలను అరెస్టులకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. మాజీ సీనియర్ మంత్రి హరీష్ రావును బలవంతంగా గుంజుకపోయి కారులో ఎక్కించుకుని వెళ్లడం దురదృష్టకరమని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో కక్ష సాధింపు రాజకీయాలు చేయలేదని కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేయలేదని చెప్పారు. త్వరలోనే ప్రజలు తిరుగుబాటు చేసే రోజులు వస్తాయని కాలం కలిసి వస్తే శిక్ష తప్పదని హెచ్చరించారు. రైతు రుణమాఫీ, రైతుబంధు, కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం, ఆడపిల్లలకు స్కూటీలు రకరకాల అబద్ధపు హామీలు ఇచ్చి పబ్బం గడుపుకున్నారన్నారు. సంవత్సర పరిపాలనలో తులం బంగారం ఇవ్వలేదని వందల మందికి రైతులకు రుణమాఫీ కాలేదని వారందరూ అధికారుల వద్దకు వచ్చి ప్రశ్నిస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయకపోతే వారి చేత రోడ్డుమీదికి వచ్చి ప్రెస్ మీట్ పెట్టి ప్రజలకు తెలియజేస్తామని సవాల్ చేశారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని అన్నారు. ఈ సమావేశంలో సెస్ డైరెక్టర్,మండల పార్టీ అధ్యక్షులు వరుస కృష్ణ హరి,సీనియర్ నాయకులు అందే సుభాష్, గుల్లపల్లి నర్సింహారెడ్డి, గుండాడి వెంకట్ రెడ్డి, మీసం రాజయ్య, పందిర్ల పరశురాములు, సీత్యనాయక్, బాల గౌడ్, ఎలగందుల నర్సింలు, బండారపు బాల్ రెడ్డి, ఎడ్ల సందీప్, హాసన్, తిరుపతి నాయక్, సుధాకర్ రావు, మధు,దేవరాజు, నాగరాజు, అనిల్, ప్రమోద్, శివ తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ హిందువులపై దాడులు అమానుషం

### భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



వాయిస్ టుడే డిసెంబర్ 5( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ): హిందువులపై జరుగుతున్న దాడులు అమానుషం అని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. ఈ సందర్భంగా గురువారం నాడు అద్దాల మందిరం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దేశంలో ఉన్న హిందువులందరు సంఘటితం కావాలన్నారు. బాంగ్లాదేశ్ లో ఉన్న హిందులపై దాడులు సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐదు నిమిషాలు దేశ భద్రత బలగాలను బాంగ్లాదేశ్ పంపితే ఆ దేశం రూపు రేఖలు లేకుండ పోతుందన్నారు. హిందువులు ఐక్యంగా ఉండి సనాతన ధర్మాన్ని, ఆలయాలను కాపాడుకోవాలన్నారు. హిందూ సనాతన ధర్మం ఎంతో గొప్పదన్నారు. ప్రపంచ దేశాలు సైతం హిందూ ధర్మాన్ని గౌరవిస్తున్నాయన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం..

### 90.54 శాతం ఓట్లు పోలు..



రాజమహేంద్రవరం, డిసెంబర్ 5 (వాయిస్ టుడే ప్రతినిధి) ఉమ్మడి తూర్పు,పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికలకు సంబంధించి రాజమండ్రీ అర్బన్ పోలింగ్ కేంద్రం లో ఓటింగ్ ప్రక్రియను తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కె.హర్షవర్ధన్ ఓటింగ్ సరళి ని పరిశీలించారు.అనంతరం ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్లు పోలైన బ్యాలెట్ బాక్సు లను భద్రపరిచేందుకు సిద్ధం చేసిన మధ్యంతర స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ వద్ద చేపట్టిన ఏర్పాట్లను ఆర్డీవో లు ఆర్ కృష్ణ నాయక్ , రాణి సుస్మిత లు పరిశీలకులకు వివరించారు.అంతకు ముందు కలక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామ మూర్తి కలిసి జిల్లా వ్యాప్తంగా 20 పోలింగ్ కేంద్రాలలో జరిగిన పోలింగ్ వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జెసి చిన్న రాముడు, డి ఆర్వో టి సీతారామ మూర్తి లు మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ పూర్తి అయిన తరువాత ఆయా బ్యాలెట్ బాక్సు లను భద్రత మధ్య ఆర్ట్స్ కళాశాల కు తీసుకువస్తామన్నారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన రిసీప్షన్ కేంద్రంలో స్టాట్యూటరీ, నాన్ స్టాట్యు టరీ ఫారాలను సేకరించి మధ్యంతర స్ట్రాంగ్ రూములో భద్రపరచనున్నట్లు తెలిపారు.వాటిని కాకినాడ లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ కు పంపనున్నట్లు పేర్కొన్నారు.

**90.54 శాతం పోలింగ్..**

తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని 20 పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రము 4.00 గంటల వరకు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ 90.54 శాతం నమోదయింది. మొత్తం ఓటర్లు 2990 మంది ఉండగా,2707 మంది టీచర్లు తమఓటు హక్కును వినియోగించుకున్నారు.



## బాలికలకు కుట్టుమిషన్లు పంపిణీ చేసిన మేజిస్ట్రేట్

భద్రాచలం, డిసెంబర్ 05 (వాయిస్ టు డే ) భద్రాచలం జ్యుడీషియల్ కోర్టు మేజిస్ట్రేట్ వి. శివ నాయక్ గురువారం బాలికలకు కుట్టుమిషన్లు పంపిణీ చేసారు. ఈ నెల 3న వికలాంగుల అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా వికాసం పాఠశాలను మేజిస్ట్రేట్ వి శివనాయక్ సందర్శించారు. ఆ సందర్భం లో బాలికల కోసం మూడు కుట్టుమిషన్లు బహుకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు. మేజిస్ట్రేట్ తన సిబ్బంది తో పాటు వికాసం పాఠశాలకు వెళ్లి మూడు కుట్టుమిషన్లు పంపిణీ చేసారు. వికలాంగుల దినోత్సవం రోజున నిర్వహించిన ఆటలు పోటీలలో గెలిచిన వారికి మెమెంటోలు, ప్రశంసా పత్రాలు ను మేజిస్ట్రేట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ మధు ప్రసాద్, ప్రిన్సిపల్ అరుణకుమారి, న్యాయవాది విజ్జగిరి రవితేజ, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## ఏలూరులో ఓటింగ్ సరళి పరిశీలించిన డి.ఎస్.పి..

ఏలూరు, డిసెంబర్ 5 (వాయిస్ టుడే ప్రతినిధి) ఏలూరు జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్ర రావు గురువారం పరిశీలించారు. ఏలూరు జిల్లా లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ బందోబస్తును ఆయన పర్యవేక్షించారు. ఏలూరు జూనియర్ కాలేజీ వద్ద ఉన్న పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ పోలింగ్ సరళి ని పరిశీలించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి సిబ్బందితో మాట్లాడుతూ ఎటువంటి అపోహలకు, సంఘటనలకు తావివ్వకుండగా తూచా తప్పకుండా 144 సెక్షన్ ను అమలు చేయాలని పోలింగ్ కేంద్రానికి రెండు వందల మీటర్ల లోపు ఎటువంటి ప్రచార కార్యక్రమాలు జరగకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఏలూరు వన్ టౌన్ ఎస్ఐ మదీనా భాషా, ఏలూరు త్రీ టౌన్ ఎస్ఐ అజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

# శరవేగంగా కామారెడ్డి రైల్వే స్టేషన్ అభివృద్ధి

**2024 అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద కామారెడ్డి రైల్వే స్టేషన్ రూ.39.84 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి**

**రైలు వినియోగదారులకు మెరుగైన సౌకర్యం మరియు సౌలభ్యం కల్పించే దృక్పథంతో**

**శరవేగంగా జరుగుతున్న పునరాభివృద్ధి పనులు.**



కామరెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 5 : భారతీయ రైల్వేలు ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దృక్పథంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధితో రూపాంతరం చెందుతుంది. ఈ దిశలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా "అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" (ఏ.బి.ఎస్.ఎస్.) కింద 40 రైల్వే స్టేషన్‌లను రూ. 2,737 కోట్ల అంచనా వ్యయంతో ప్రయాణీకులకు ఆధునిక సౌకర్యాలను అందించడానికి మరియు వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి ఎంపిక చేసి పునరాభివృద్ధి చేస్తున్నారు. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆగస్టు 2023 మరియు ఫిబ్రవరి, 2024లో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేయడంతో ఈ పథకం ఊపందుకుంది. ప్రస్తుతం పెద్ద ఎత్తున చేపట్టిన అమృత్ భారత్ స్టేషన్ల అభివృద్ధిలో భాగమైన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా సాగుతున్న ప్రధాన పునరాభివృద్ధి పనులు కూడా ఉన్నాయి. వీటితోపాటు జంట నగరాల ప్రాంతంలో ఇప్పటికే ఉన్న ఇతర రైలు టెర్మినళ్లలో రద్దీని తగ్గించడానికి, చర్లపల్లి స్టేషన్ అన్నిసౌకర్యాలతో అభివృద్ధి చేయబడింది మరియు నగర ప్రజల సౌకర్యార్థం ప్రత్యామ్నాయ టెర్మినల్‌గా రూపొందించబడింది. భారత రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిచేయడం లక్ష్యంగా పెట్టుకుని ఏ.బి.ఎస్.ఎస్.విధానాన్ని రూపొందించింది. ఈ ఆలోచన ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరియు రైల్వే స్టేషన్‌లలో పాట్రోనేజ్ పెంపొందించే మాస్టర్ ప్లాన్ ప్రకారం వివిధ కీలక అంశాల అమలుపై ఆధారపడింది. అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింది పునరాభివృద్ధికై ఎంపిక చేసిన 40 రైల్వే స్టేషన్‌లలో కామారెడ్డి స్టేషన్ ఒకటి. తెలంగాణలోని కామారెడ్డి జిల్లాకు కామారెడ్డి పట్టణం ప్రధాన జిల్లా కేంద్రం . 1896 సంవత్సరంలో 629 కి.మీ పొడవుతో హైదరాబాద్ నుండి మన్మాడ్ జంక్షన్ రైలు మార్గం ప్రారంభించబడింది. ఇది దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో ఉంది. ఇది పూర్వం నిజాం గ్యారెంటీడ్ స్టేట్ రైల్వే (ఎన్.జి.ఎస్.ఆర్.) మరియు గోదావరి వ్యాలీ రైల్వేలచే నిర్మించబడిన హైదరాబాద్-మన్మాడ్ రైల్వే లైన్ అని పిలువబడింది. సికింద్రాబాద్-మన్మాడ్ తెలంగాణ మరియు మహారాష్ట్ర రాష్ట్రాలను అనుసంధానం చేస్తున్న ఒక ముఖ్యమైన రైలు మార్గం. సికింద్రాబాద్-మన్మాడ్ రైలు మార్గం కామారెడ్డిని కలుపుతూ భారతదేశంలోని ప్రధాన నగరాల్లోని వివిధ ప్రాంతాలకు ప్రధాన వ్యవసాయ ఉత్పత్తులను మరియు ప్రయాణీకులకు రవాణా సేవలను అందించే ప్రధానమైన వనరు .

**అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ప్రణాళిక చేయబడిన సౌకర్యాలు :**

కామారెడ్డి రైల్వే స్టేషన్ హైదరాబాద్ డివిజన్ పరిధిలో నాన్-సబర్బన్ గ్రేడ్-4 (ఎన్.ఎస్.జి.-4)గా వర్గీకరించబడింది.

కాచిగూడ - ముదే?డ్ మార్గంలోనున్న ఈ స్టేషన్ కామారెడ్డి మరియు చుట్టుపక్కల నివసిస్తున్న ప్రయాణికులకు సేవలను అందిస్తుంది.

ఈ స్టేషన్‌లో సికింద్రాబాద్, నాగర్‌సోల్, ముంబై, నాందేడ్, తిరుపతి, బెంగళూరు మొదలైన అనేక దిశలలో ముఖ్యమైన సూపర్‌ఫాస్ట్ రైళ్లు కూడా ఆగుతాయి.

ఈ స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏ.బి.ఎస్.ఎస్.) కింద సుమారుగా రూ. 39.84 కోట్లతో పునరాభివృద్ధి చేయడానికి గుర్తించబడింది .

**ప్రతిపాదిత పనులు**

సుమారు 360 చ.మీ. విస్తీర్ణంతో స్టేషన్ భవన పునరాభివృద్ధి.

స్టేషన్ ప్రాంగణం అభివృద్ధి (సుమారు 2450 చ.మీ.లు )

స్టేషన్ మొదటి ప్రవేశ ద్వారం సౌకర్యాల అభివృద్ధి.

రెండవ ప్రవేశం ఏర్పాటు మరియు ఇప్పటికే ఉన్న షెడ్‌ను బుకింగ్ కార్యాలయంగా మార్చడం.

మొదటి ప్రవేశంలో జి.ఆర్.పి. కార్యాలయాన్ని కూల్చివేయడం పూర్తయింది మరియు ట్రాక్ మెషిన్ విశ్రాంతి గదిని జి.ఆర్.పి. కార్యాలయంగా మార్చడం పురోగతిలో ఉంది.

ప్రయాణీకుల సౌకర్యార్థం 3 లిఫ్ట్‌లు & 2 ఎస్కలేటర్ల ఏర్పాటుతో పాటు 12 మీటర్ల వెడల్పు గల పాదచారుల వంతెన నిర్మాణం.

ప్లాట్‌ఫారమ్ ఉపరితల మెరుగుదల.

ప్లాట్‌ఫారమ్ పై అదనపు కప్పు ఏర్పాటు.

దివ్యాంగుల సౌకర్యాలతో సహా టాయిలెట్ల మెరుగుదలలు మరియు నిర్మాణం.

స్టేషన్ ప్రాంగణంలో కళలు మరియు సంస్కృతిని వర్ణించడం.ప్రయాణీకులకు అనుకూలంగా కోచ్ ల ను తెలిపే మరియు రైళ్ల రాకపోకలను తెలియజేసే సూచిక బోర్డులు.

వి.ఐ. పి.లాంజ్ అభివృద్ధి పనులు పూర్తి చేయబడినాయి.

ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తి చేయాలనే లక్ష్యంతో అన్ని పనులు ఏకకాలంలో శర వేగంగా జరుగుతున్నాయి.



## పిఠాపురంలో పోలింగ్ బూత్ పరిశీలించిన ఎస్పీ, ఎన్నికల అబ్జర్వర్

పిఠాపురం, డిసెంబర్ 5 (వాయిస్ టుడే ప్రతినిధి): కాకినాడ జిల్లా పిఠాపురం లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్ పోలింగ్ బూత్ భద్రతా ఏర్పాట్లను కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గురువారం పరిశీలించారు.పిఠాపురం మండల రెవిన్యూ అధికారి (తహసీల్దార్) కార్యాలయం లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ భద్రత ఏర్పాట్లను ఎలక్షన్ అబ్జర్వర్ కె హర్షవర్ధన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలక్షన్ అబ్జర్వర్ మరియు ఎస్పీ జిల్లా పోలింగ్ స్టేషన్ల భద్రత, బాలట్ బాక్స్ ల తరలింపు, లెక్కింపు సమయంలో తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. పిఠాపురం టౌన్ ఎస్ఐ మణికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలవరం ఎమ్మెల్యే ని కలిసిన ఎం ఆర్ పి ఎస్ నాయకులు విస్సంపల్లి



జంగారెడ్డిగూడెం, డిసెంబర్ 5 (వాయిస్ టుడే ప్రతినిధి): పోలవరం శాసనసభ్యులు సిరి బాలరాజు ని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు మరియు పోలవరం నియోజకవర్గ పరిశీలకులు విస్సంపల్లి సిద్ధూ మాదిగ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్ సి వర్గీకరణ అమలు విషయంలో కూటమి ప్రభుత్వం కమిషన్ వేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలకు ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, లోకేష్ చేస్తున్న కృషికి సిద్ధూ మాదిగ కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు సిద్ధూ మాదిగ, పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజుకు భారత రాజ్యాంగ పీఠికను బహుకరించారు.

## కొత్తగా ఒక్క పింఛన్, ఒక్క రేషన్ కార్డు ఇవ్వని ప్రభుత్వానికి సంబరాలు ఎందుకు

**రాష్ట్రాన్ని అప్పుల ఊబి లోకి నెట్టేసింది**

**ప్రతిపక్షాలను తిట్టడం తప్ప యాడాది కాలంగా రేవంత్ రెడ్డి చేసింది యేమి లేదు.**

**యాడాది రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలపై**

**కామారెడ్డిలో బైక్ ర్యాలీ సందర్భంగా బీజేపీ నాయకులు**



కామరెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 5: బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని బీజేపీ కార్యకర్తలు ఏడాది రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పట్టణంలోని పురవిధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. CSI గ్రౌండ్ నుండి ప్రారంభం అయిన బైక్ ర్యాలీ కొత్త బస్ స్టాండు, నిజాం సాగర్ చౌరస్తా, కమాన్, స్టేషన్ రోడ్, పొట్టి శ్రీరాములు విగ్రహం, JPN విగ్రహం, పాంచ్ చౌరస్తా, పెద్దబజార్, ల మీదుగా దేవునిపల్లి వరకు కొనసాగింది.

ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ 6 గ్యారెంటీ లు అని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం 66 అబద్ధపు మాటలతో పబ్బం గడుపుతుంది తప్ప ప్రజాపాలన చేయటం లేదనీ అన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి కొత్తగా ఒక్క పింఛన్, ఒక్క రేషన్ కార్డు ఇవ్వని ప్రభుత్వానికి సంబరాలు ఎందుకు అని ప్రశ్నించారు. ఒక్క లబ్దిదారుడికి కూడా సొంత ఇంటి కళ నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పాలన అంటే ఇదేనా నమూనా అని ప్రశ్నించారు. ఏడాది పాలన పూర్తిగా విఫలం అయ్యింది అని, రాష్ట్రాన్ని అప్పుల ఊబి లోకి నెట్టేసిందనీ అన్నారు. ప్రతిపక్షాలను తిట్టడం తప్ప యాడాది కాలంగా రేవంత్ రెడ్డి చేసింది యేమి లేదనీ అన్నారు.





## పురమందిరంలో ఘనంగా ఎక్సామ్ మంత్ర

నెల్లూరు, డిసెంబర్ 5 (వాయిస్ టుడే ప్రతినిధి): స్థానిక ట్రంక్ రోడ్డు లోని రేబాల వారి పురమందిరం లో వివేకం ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలు రాసి విద్యార్థులకు మోటివేటర్లు కరిమద్దెల నరసింహారెడ్డి,సుధీర్ సంద్ర,అభిషేక్,భారతి,నీలిమ,సరిత, జగన్ ,రమేష్,సీతారామ రావ్ తదితరులు పలు విషయాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి పలు పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోటా సత్యనారాయణ జె.ఎ.సి. జోన్ ప్రెసిడెంట్, గోపీకృష్ణ జె.ఎ సి. జోన్ చైర్మన్, జెసిఐ మాజీ అధ్యక్షుడు మురిగిపూడి ట్రస్ట్ అధ్యక్షుడు సతీష్ కుమార్, ఆర్గనైజర్లు మల్లిఖార్జున, ఖాదర్,జెసి ఐ ప్రెసిడెంట్ రాం,అనిరుధ్,పోత్తూరు సాయి,వొమ్మినా మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 6 డిసెంబరు 2024

# శంకర్ పల్లి మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించిన బిజెపి కార్యకర్తలు



చేవెళ్ల..డిసెంబర్ 5(వాయిస్ టుడే)శంకర్ పల్లి మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహనలో బిజెపి నేతలు, మండల బీజేపీ అధ్యక్షులు రాములు గౌడ్ అద్వర్యం లో, బైక్ ర్యాలీ నిర్వహించి , మండల రేవేన్యు అధికారి కి మేమ్మే సమర్పించారు.ఈ సందర్భంగా బిజేపి రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ , జిల్లా దిశ అభివృద్ధి కమిటి సభ్యులు ప్రభాకర్ రేడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఒక సంవత్సర కాలం అవుతుందని ,అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలు అమలు చేస్తానని, సమ్మక్క సారలమ్మ మీద ఒట్టేసి చెప్పాడు.

### ఈ ప్రభుత్వానికి ప్రజల పైన చిత్తశుద్ధి లేదు

రైతుబంధు జాడే లేదు మహిళలకి 2500 ఇస్తానన్న ముఖ్యమంత్రి ఇప్పటికి ఇవ్వలేదు. వృద్యాప్య పింఛన్ 2000 నుండి 4000 రూపాయలు ఇస్తానని ఇప్పటివరకు దాని జాడే లేదు. ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తానని చెప్పి కొద్ది వరకు చేసి మిగతా రైతుల పరిస్థితి మరీ దయనీయం రుణమాఫీ జాడే లేదు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తానన్న ముఖ్యమంత్రి స్థానిక సంస్థల నోటిఫికేషన్ ఇప్పటివరకు దాని ఊసే లేదు కేవలం ఈ ప్రభుత్వం పబ్బం గడుపుతూ వస్తు రుణమాఫీ చేయడం లేదు. రైతులకు రుణమాఫీ అయితే రైతులు సంబరాలు చేసుకోవాలి కానీ రాజకీయ నాయకులు మాత్రమే చేసుకుంటున్నారు. ఇది రైతు ప్రభుత్వమా ప్రజల ప్రభుత్వము మీరే చెప్పాలి.

ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నెలలు ప్రజా దర్బార్ పేరిట కాలం గడిపారు మూడు నెలలు మూసి ప్రక్షాళన అని మూడు నెలలు గడిపారు. మూడు నెలలు కుల గణన అని కాలం గడిపారు. హైడ్రా పేరిట పేదల ఇళ్లను కూల్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన తెలిపారు. ఆగస్టు 15 వరకు 6 గ్యారంటీల అమలు చేయకపోతే సమ్మక్క సారలమ్మ మీద ఒట్టు అన్న సీఎం నిజంగానే ఆరు గ్యారంటీలు అమలు కాలేదు కానీ భూకంపం మాత్రం వచ్చింది. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి బిజెపి అధ్యక్షులు రాములు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మేంబర్ ఎల్ ప్రభాకర్ రెడ్డి, మండల బిజేపి ఉపాధ్యక్షులు వెంకటేష్,మున్సిపల్ బిజేపి ఇంచార్జ్ వాసుదేవ్ కన్న, ఎక్స్ ఎంపీపీ బిర్లా నరసింహులు, చేవేళ్ళ బిజేపి నాయకులు వైభవ్ రేడ్డి , బిజెపి సీనియర్ బయన్న గోపులాపురం ఎక్స్ సర్పంచ్, బాబు నాయక్ శంకర్ పల్లి మండల బిజెపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుడు మొరే భాస్కర్ మృతికి ఘన నివాళులర్పించిన వనమా రాఘవ

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 5: గురువారం అనారోగ్యంతో మరణించిన తెలంగాణ ఉద్యమకారుడు మొరె భాస్కర్ స్వగృహానికి వెళ్లి మోరే భాస్కర్ పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాల వేసి ఘన నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ వనమా రాఘవ వెంట మాజీ ఎంపీపీ బాదావత శాంతి, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ సర్పంచ్ మోతి,టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు సంకు బాపన అనుదీప్, బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి బొమ్మిడి శ్రీకాంత్, గౌస్, ఎం ఏ మజీద్,సురేందర్, రెడ్డి బ్రదర్, హుస్సేన్,రాజేందర్, అశోక్, కోయాడ శ్రీను, పితాని సత్యనారాయన, పిల్లి కుమార్, నగేష్, షెరీఫ్, రాము, అవునూరి చంద్రయ్య, బొమ్మిడి రమాకాంత్, బంధుగుల శ్రీధర్ పాల్గొన్నారు.



## ఈరసారపు యాదగిరిగౌడ్ నిర్వహించిన మహా పడి పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసారపు యదగిరిగౌడ్ స్వగృహంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజలో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యుల తో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి,అభిషేకం లో పాల్గొన్నారు,ఆ తర్వాత అయ్యప్ప స్వామి 18మెట్ల పై జ్యోతిలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అయ్యప్పస్వాముల, భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్న దేవాదాయ శాఖ ఐ ఏ ఎస్ కమీషనర్ శ్రీధర్

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని ఐ ఏ ఎస్ దేవాదాయ కమిషనర్ శ్రీధర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు వేదపండితులు వేదమంత్రాలతో వారిని ఆశీర్వదించారు.ఆలయ ఈఓ భాస్కరరావు స్వామివారి ఫోటో,అభిషేక మహా ప్రసాదం లడ్డూను అందజేశారు..



## ఆంజనేయ స్వామి హుండీ లెక్కింపు



మక్తల్ డిసెంబర్ 05 వాయిస్ టుడే ప్రతినిధి: పడమటి ఆంజనేయ స్వామి దేవస్థానం.స్వామివారి హుండీ దేవదాయ శాఖ అధికారి హుండీ పరిశీలకులు తిరుపతి గారి ఆధ్వర్యంలో లెక్కించగా రూపాయలు 353261/-వచ్చినట్లు ఈవో శ్యాంసుందరాచారి తెలిపారు. నోట్లు 312530/- నాణెములు 40731/- లెక్కించనైనదని, స్వామివారి సేవలో ప్రధాన అర్చకులు శ్రీ. పి ప్రాణేశాచారి, అరవిందాచారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు అరెస్ట్ అక్రమం



మక్తల్ డిసెంబర్ 5 వాయిస్ టుడే ప్రతినిధి: హరీశ్ రావు అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నామని మక్తల్ బి.ఆర్.ఎస్ టౌన్ అధ్యక్షులు జె.చిన్నహన్మంతు తెలిపారు. వెంటనే విడుదల చేయాలని కోరారు. మక్తల్ మున్సిపాలిటీ కౌన్సర్లు అన్వర్ హుసేన్ , జగ్గాలి రాములు, ఎరుకలి.మొగులప్ప BRS సినియర్ నాయకులు జుట్ల.శంకర్, BRS యూత్ అధ్యక్షులు నర్సింహా రెడ్డి,చందాపూర్ అశోక్ గౌడ్,శివారెడ్డి, MD. మన్నాన్ భాయ్ పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాసా కిట్స్ పంపిణీ...

హన్మకొండ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 05: అమెరికాలో ఏటా నిర్వహించే “నాసా కాంటెస్ట్” లో భాగంగా హన్మకొండ లోని శ్రీ చైతన్య సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు అంతరిక్షంపై రూపొందించిన ప్రాజెక్టులను “నాసా” సంస్థకు పంపిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు నాసా కిట్స్ ను ఎంజిఎం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా,ఘటిక రంజిత్ కుమార్ చేతుల మీదుగా గురువారం నాడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా,రంజిత్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి విద్యార్థుల్లో అంతరిక్షం పై అవగాహనను కల్పించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా అభినందనీయమనీ అయన అన్నారు. ఈ ఏడాది కాంటెస్ట్ లో చైతన్య స్కూల్ కు ప్రథమ బహుమతి రావాలని ఈ సందర్భంగా అయన ఆకాంక్షించారు. స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నాసా కాంటెస్ట్ లో తమ స్కూలుకు బహుమతులు దక్కుతున్నాయని పేర్కొన్నారు. ఈసారి నాసా ఇన్చార్జ్ శశి కుమార్ ఆధ్వర్యంలో 4 ప్రాజెక్టులను పంపుతున్నట్లుగా ఆమె తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, అకాడమిక్ డైరెక్టర్ శ్రీవిద్య , డీజీఎం చేతన్, ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి, కో ఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ త్రిపురాదేవి, నాసా ఇన్చార్జ్ శశి కుమార్ పాల్గొన్నారు.

## ఆగిన లారీని ఢీ కొన్న మరో లారీ.

### అదనపు డ్రైవర్ మృతి



దంతాలపల్లి డిసెంబర్5(వాయిస్ టుడే):- ఆగి ఉన్న లారీని వెనుక నుండి మరో లారీ బలంగా ఢీ కొనడంతో అదనపు డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండలంలోని బీరిశెట్టిగూడెం వద్ద గురువారం ఉదయం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై పిల్లల రాజు తెలిపిన వివరాల ప్రకారం, హర్యానా నుండి విజయవాడకు బాస్మతి బియ్యం లోడుతో వెళ్లే లారీ (ఎపి 39 యూబీ 2169) డ్రైవర్ ఎస్ కె.సాకీర్ అజాగ్రత్త, అతివేగం కారణంగా వరంగల్ - ఖమ్మం ప్రధాన రహదారిపై బీరిశెట్టి గూడెం గ్రామం వద్దకు చేరుకోగానే, రోడ్డు పక్కన ఆగి ఉన్న మరొక లారీ (టీఎస్ 03 యూబీ 6789) ని వెనుక నుండి బలంగా ఢీకొట్టింది. దీంతో ఎస్ కె.సాకీర్ నడిపే లారీలో నిద్రిస్తున్న మరొక తోటి డ్రైవర్ ఎస్.కె ఇర్ఫాన్ (23) కు తీవ్ర గాయాలు కావడంతో, విషయం తెలుసుకున్న పోలీసులు, స్థానికుల సహాయంతో ఆసుపత్రికి తరలించే క్రమంలో అంబులెన్స్ లోనే మృతి చెందడం జరిగింది. మృతుడు హర్యానా రాష్ట్రము లోని సింగార గ్రామానికి చెందిన వాడు. మృతుడి సోదరుడు జఫ్ఫ్రూ (హర్యానా) యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.



## హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి

### సూపరిండెంట్‌కి సిఐటియు వినతి

భద్రాచలం, డిసెంబర్ 05 ( వాయిస్ టు డే): భద్రాచలం లోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ పేషెంట్ కేర్ ఇతర విభాగాలలో సేవలందిస్తున్న సుమారు 100 మంది ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులు గత మూడు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారులు స్పందించి వేతనాలను విడుదల చేపించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న కార్మికుల పట్ల వారి విధానాలు ఏమాత్రం మారటం లేదని విమర్శించారు. ప్రతిసారి కార్మికులకు నాలుగైదు నెలల వరకు వేతనాలు విడుదల చేయకుండా కార్మికుల జీవితాలతో చెలగాటలాడుతున్నారని అన్నారు. కార్మికులకు జీతాలు అందక బయట అధిక వడ్డీలకు డబ్బులు అప్పుగా తీసుకుంటూ కాలం గడుపుతున్న పరిస్థితుల్లో ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చిన పరిస్థితుల్లో మార్పు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల వేతనాల విషయంలో వెంటనే ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని కార్మికులకు వెంటనే వేతనాలను ఇప్పించాలని డిమాండ్ చేశారు. నాలుగు రాష్ట్రాల సరిహద్దుగా ఉన్న భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో కార్మికులకు వేతనాలు లేకపోతే తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే రోగులకు సేవలు సకాలంలో అందించాలన్న ఆసుపత్రి ఏరియా మొత్తం పరిశుభ్రంగా ఉండాలన్న పేషెంట్లకు సేవ చేయాలన్న కార్మికులు పస్తులు ఉంటే అది ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. కార్మికులు కడుపునిండా తింటే గాని పనిచేయలేని పరిస్థితులలో కనీసం కార్మికులు చేసిన పనికైనా వేతనం సకాలంలో ఇవ్వకపోతే కార్మికులు ఎలా పనిచేస్తారని నర్సారెడ్డి అధికారులను ప్రశ్నించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికులు అందరి పరిస్థితి ఇదే విధంగా ఉన్న విషయాన్ని అధికారులు గుర్తించి తక్షణమే వారికి రావలసిన వేతనాలు చెల్లించే దానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అజయ్ కుమార్ హాస్పిటల్ వర్కర్స్ రమాదేవి,రమణ, అంజలి,కుమారి, మమత, బాయమ్మ పాల్గొన్నారు.



## వర్గీకరణ చట్టబద్ధ కల్పించాలని డిమాండ్ చేస్తూ బైక్ ర్యాలీ

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి మాదిగ దండోరా 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణ చట్టబద్ధ కల్పించాలని చేస్తున్న పోరాట ఫలితంగా ఉన్న ఆగస్టు ఒకటో తారీఖున సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఏదైతే ఉందో వర్గీకరణ చేసుకోవచ్చని ఇచ్చిన తీర్పులు ఎమ్మటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ శీతాకాల సమావేశాలలో వర్గీకరణ చట్టబద్ధ కల్పించాలని డిమాండ్ చేస్తూ గత మూడు రోజులుగా యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి బైక్ ర్యాలీ యాదగిరిగుట్టకు చేరుకోవడం జరిగింది యాదగిరిగుట్ట లోని అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ మహనీయుల విగ్రహాలకు పూలమాల లేసి ఇట్టి ర్యాలీని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కూరెల్లరమేష్ మాదిగ రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు నిలబడగానే వెన్ను వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి అన్ని రాష్ట్రాల కంటే ముందు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చేస్తానని మాదిగలకుకున్యాయం చేస్తానని అసెంబ్లీ సాక్షిగా మాట ఇవ్వడం జరిగింది మరి ఇప్పుడు అట్టి మాటను నిలబెట్టుకోవాలని ఈ శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లోనే వర్గీకరణ చట్టబద్ధ కల్పించి మాదిగలకు న్యాయం చేయాలని చెప్పేసి విజ్ఞప్తి చేస్తా ఉన్నాం అలాగే ఏదైతే కేసీఆర్ ప్రభుత్వం దళిత బంధువు తెచ్చారు అట్టి దళిత బందులో పది లక్షలు కాదు. 12 లక్షలతో అంబేద్కర్ పేరు మీద 12 లక్షలు ఇస్తానని అన్నారు అట్టి మాటలు కూడా నిలబెట్టుకోవాలని కోరుతున్నాం. అలాగే మాదిగల అసైన్డ్ భూములకపట్టాల ఇవ్వాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అన్యక్రాంతం అవుతున్న లిడ్ క్యాప్భ భూములను పరిరక్షించి పరిరక్షించి తోళ్ల పరిశ్రమలుఏర్పాటు చేసి మాదిగ నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తిచేస్తా ఉన్నాం అందులో భాగంగానే యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం మాసాయిపేట సాదివెల్లి గౌరాయపల్లి మల్లాపురం వంగపెల్లి రామాజీపేట చిన్న కందుకూరు పెద్ద కందుకూరు గ్రామాలలో ఈ యాత్ర ఈరోజు జరగడం జరిగింది ఈ యాత్రలో జిల్లా అధికార ప్రతినిధి గుర్రం మహేందర్ జిల్లా కార్యదర్శి బొట్ల శ్రీను జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘీ స్వామి గుట్టమండల అధ్యక్షులు వడ్లకొండ శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి దుబ్బాసికుమార్ అన్నం పట్ల మైపాల్ భైరపాక సురేష్ వంగపెల్లి చిరంజీవి దత్తపు నరేష్ తదితరులు పాల్గొన్నారు

## స్వల్ప కాలిక, దీర్ఘకాలిక ఋణాలు లక్ష్యనుకనుగుణంగా మంజూరు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామిరెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 5 : గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో, రెండవ త్రైమాసిక బ్యాంకర్ల జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక, మొలికసదుపాయాల ఋణాలు, ఏం.ఎస్.ఏం.ఈ., విద్యా ఋణాలు, గృహ రుణాలు, స్వయం సహాయక బృందాలకు ఋణాలు, ఇతర ప్రాధాన్యత పథకాలకు సంబంధించిన వాటిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెండవ త్రైమాసికంలో సాధించిన ప్రగతి, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి సాధించవలసిన ప్రగతి లపై సమావేశంలో చర్చించడం జరిగిందని తెలిపారు. వార్షిక క్రెడిట్ ప్లాన్ 4695 కోట్లు కాగా సెప్టెంబర్ మాసాంతం వరకు 2030 కోట్లు ఋణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. నిర్ణయించిన ప్రగతి సాధించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, నాబార్డ్ డి. డి.ఏం. ప్రవీణ్, భారత రిజర్వ్ బ్యాంక్ ఏ.జి.ఏం. రహమాన్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రవికాంత్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, వివిధ శాఖల అధికారులు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.